# సూర్య
నేటి దినపత్రిక

బుధవారం
7 ఫిబ్రవరి
2024
పేజీలు 12

## అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్


### పెదవడ్లపూడిలో భువనేశ్వరికి
## ఘన స్వాగతం



మంగళగిరి, మేజర్ న్యూస్: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంగళగిరి నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటించారు. దీనిలో భాగంగా పెదవడ్లపూడి సెంటర్ లో రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో భువనేశ్వరికి ఘన స్వాగతం పలికారు. ప్రజలు, పార్టీ శ్రేణులు అమెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్య, జనసేన పార్టీ అధ్యక్షుడు నడపన దుర్గారావు, మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, మొద్దుకూరి రమేష్,బొర్రా శ్రీకాంత్, కొడవలి ఆనంద్, జాలాది సందీప్, కటారి సాంబయ్య, బోయపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వాలకు మార్గదర్శకం
# పద్మశ్రీ ఇనాక్ రచనలు






మంగళగిరి, మేజర్ న్యూస్ : పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాకు రచనలన్నీ కన్నీరు, శ్వేధం, రక్తంతో కలగలిపి వచ్చాయని ద్రవిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధు జ్యోతి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల, తెలుగు విభాగాలు సంయుక్తంగా మంగళవారం ఆచార్య కొలకలూరీ ఇనాక్ సమగ్ర రచనలపై జాతీయ సదస్సును నిర్వహించాయి. ఈ సదస్సుకు కీలక ఉపన్యాసకులుగా పాల్గొన్న ఆచార్య మధు జ్యోతి మాట్లాడుతూ ఇనాక్ రచనలన్నీ ప్రభుత్వాలకు మార్గదర్శకం చేసేలా ఉంటాయన్నారు. మిగతా 2లో

- కుటుంబం, సమాజాన్ని ఒకేలా చూసిన వ్యక్తి ఇనాక్
- ఆయన సాహిత్యాన్ని ప్రపంచానికి మరింత పరిచయం చేయాలి
- గుర్రం జాషువా తర్వాత ఆ స్థానం కొలకలూరి ఇనాక్‌దే
- జ్ఞానపీఠ, నోబెల్ బహుమతులకు అన్ని అర్హతలు వ్యక్తి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్
- రచనలపై నాగార్జున యూనివర్శిటీలో జాతీయ సదస్సు

## అన్ని చర్యలు తీసుకోవాలి



- ఎన్నికలకు స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మిగతా 2లో...

## ఉద్యోగాల భర్తీకి దరఖాస్తు చేసుకోండి



వివరాలు 3లో





## నిబద్ధత గల నేత సీఎం జగన్

- 20వేల మంది గుడివాడ ప్రజల సొంతింటి కల నిజం చేసిన ఘనత సీఎం జగన్ దే...
- చంద్రబాబు ఒక్క ఎకరా సేకరించినట్లు నిరూపిస్తే రాజకీయాలు నుండి తప్పకుంటా..
- టీడీపీ నేతలకు ఎమ్మెల్యే కొడాలి నాని సవాల్

వివరాలు 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## అన్ని చర్యలు తీసుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను (ఈ వివిఎంల) భద్రపరచడానికి స్ట్రాంగ్ రూమ్లు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం మంగళవారం ఇబ్రహీంపట్నం నోవా, నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పరిశీలించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, ఒక పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించి ఈవీయం, వీవీప్యాట్స్, కంట్రోల్ యూనిట్లను భద్రపరిచేందుకు వీలుగా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్‌కు అనువుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ కోరారు. ఎన్నికల పరిశీలకులకు అనువైన రూములను, అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గానికి అవసరమయ్యే స్ట్రాంగ్ రూమ్, విశాలంగా ఉండే కౌంటింగ్ హాల్‌లను పరిశీలించారు. అన్ని రూములలో లైట్లు, గాలి, వెలుతురు ఉండేలా చూడాలని, టాయిలెట్స్ నీటి సరఫరా ఉండాలని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వీలైనంతవరకు ప్రత్యేకంగా ఉండేలా చూడాలన్నారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలకు అవసరమయ్యే గదులను రూట్ మ్యాప్ లను పరిశీలించి ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. కలెక్టర్ వెంట డిఆర్ఓ వి. శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డిఓ బిహెచ్ భవాని శంకర్, తహసీల్దార్ బిఎస్వీఎస్ఆర్ఎల్ రాజు ఉన్నారు.

## స్టాక్ వివరాలను పోర్టల్‌లో పొందుపరచాలి

**జేసీ డా. పి.సంపత్ కుమార్ ఆదేశాలు**



**ఎన్‌టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ధాన్యం, బియ్యం వ్యాపారులు రిటైలర్లు, చిల్లర వ్యాపారులు, పెద్ద రిటైలర్లు, ప్రాసెసర్లు/మిల్లర్లు తమ బియ్యం లేదా వడ్లుకు సంబంధించిన స్టాక్ వివరాలను అందరికీ అందుబాటులో ఉండేలా https://evegoils.nic.in/rice/login.htmlలో తప్పనిసరిగా పొందుపరచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ ఆదేశించారు. స్టాక్ వివరాలను కేటగిరీలు వారీగా అంటే బియ్యం నూకలు, బాస్మతి కాని తెల్లబియ్యం, పారా బాయిల్ రైస్, బాస్మతి బియ్యం, వరి వివరాలను పొందుపరచాలన్నారు. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్.. తమ కార్యాలయంలో రైస్ మిల్లర్లు, రైస్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, ధాన్యం, బియ్యం వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ స్టాక్ వివరాలను ప్రభుత్వ పోర్టల్‌లో విధిగా ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా పొందుపరచాల్సిందిగా సూచించారు. నిర్లక్ష్యం వహించి, ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జి.మోహన్‌బాబు, ధాన్యం, బియ్యం వ్యాపారులు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో గొప్పది అన్నదానం




**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** డొక్కా సీతమ్మ స్ఫూర్తితో ఆకలితో వచ్చే ప్రతి ఒక్కరికి లేదు అనకుండా పెట్టే సంస్థలకి సహాయార్థం, రైస్ డ్రైవ్ ఫర్ రిపబ్లిక్ డే అనే నినాదంతో రిపబ్లిక్ డే సందర్భంగా నేటి తరం పిల్లలకు సేవా గుణం అలవాటు చెయ్యాలనే సంకల్పంతో స్టార్ విద్యాసంస్థల వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంకల్ప బలం మనిషికి చైతన్య శక్తినిస్తుంది. మనిషి తలుచుకోవాలే గాని సాధించలేని కార్యము ఏది లేదు అనే నానుడి రుజువు చేస్తూ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, మానవతావాదులు అందరూ మేము సైతం అని వారి శక్తి కొలది రైస్ ని డొనేట్ చేయడంతో అనుకున్న దాని కంటే రెండింతలు రైస్ సేకరణ జరిగింది. బందరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వాణి చేతుల మీదుగా హెల్పింగ్ స్పాట్ ఆర్గనైజేషన్, షార్కి గర్ల్స్ హాస్టల్, అన్నపూర్ణ వృద్ధాశ్రమం సంస్థలకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో ప్రసంగిస్తూ శ్రీరామ్ ని, మానవతావాదులందరినీ ప్రశంసించి ముమ్ముందు విశేష కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బందరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వాణి, స్టార్ విద్యా సంస్థల మెంటర్ శ్రీరామ్, డైరెక్టర్ అయ్యప్ప స్వామి, స్టార్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆదిత్య, స్టార్ విద్యాసంస్థల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వాలకు మార్గదర్శకం
# పద్మశ్రీ ఇనాక్ రచనలు




**(మొదటిపేజీ తరువాయి)**

ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నుండి పన్నుల రూపంలో కోతలు కోస్తూ, వ్యాపారస్తులకు పన్ను రాయితీలు ఇవ్వడాన్ని ఆయన రచనల్లో ఎప్పుడో తప్పు పట్టారన్నారు. ఇనాక్ కుటుంబం పట్ల ఎంత శ్రద్ధ చూపించారో అంతే శ్రద్ధ సమాజం పట్ల కూడా చూపించారన్నారు. ఆయన సాహిత్యాన్ని ప్రపంచానికి మరింత పరిచయం చేయాల్సిన బాధ్యత నేటి పరిశోధకులకు, అనువాదకులకు ఉందని అన్నారు. చీఫ్ పాట్రన్ గా పాల్గొన్న ఏఎన్ యూ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ మాట్లాడుతూ ఎంతమంది దళిత కవులు ఉన్నా గుర్రం జాషువా తర్వాత ఆ స్థానం కొలకలూరి ఇనాక్‌కు దక్కుతుందన్నారు. ఆయనకు అత్యంత ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ, నోబెల్ బహుమతులకు అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన రచనల ద్వారా సమాజ రూపాంతరానికి కృషి చేశారని కొనియాడారు. రెక్టర్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి మాట్లాడుతూ ఇనాక్ రచనల్లో ఆది ఆంధ్రుడు ప్రబంధకావ్యాలతో సరితూగే కావ్యమని కొనియాడారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. స్వరూపారాణి మాట్లాడుతూ తనలాంటి ఎందరో రచయిత్రులకు ఇనాక్ స్ఫూర్తిగా నిలిచారని గుర్తు చేశారు. తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి మాట్లాడుతూ కొలకలూరి ఇనాక్ తన రచనలను తన తల్లికి అంకితం ఇవ్వడాన్ని ఆమె పట్ల ఉన్న అవాజ్య ప్రేమను తెలియజేస్తుందని అన్నారు. రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ కే భగవాన్ దాసు మాట్లాడుతూ ఇనాక్ రచనలు భావితరానికి స్ఫూర్తిదాయకమని, యువత ఇనాక్ రచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఇనాక్ రచనలు చదివితే సమాజంలో అంతర్లీనంగా వాస్తవికత జీవన విధానం తెలియచేస్తుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బీ. కరుణ , తెలుగు విభాగం బిఓఎస్ ఛైర్మన్ ఆచార్య ఎన్ వి కృష్ణారావు తదితరులు మాట్లాడారు. ఆంగ్ల విభాగాధిపతి, సదస్సు డైరెక్టర్ ఆచార్య జి. చెన్నారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పలువురు అధ్యాపకులు పరిశోధకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆచార్య కొలకలూరి ఇనాక్ ను వీసి రాజశేఖర్ ఘనంగా సత్కరించారు. సత్కారం అందుకున్న ఇనాక్ ప్రతిస్పందిస్తూ తన రచనలన్నీ బడుగు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, మైనారిటీల జీవిత చిత్రాలను ఇతివృత్తాలుగా తీసుకొని సాగించినట్లు పేర్కొన్నారు. ప్రతి రచనలో కూడా పాత్రలు హుందాగా వారి హక్కుల కోసం ఓపికగా పోరాడాలే తప్ప ఆవేశంలో కోపంతో ఏమి సాధించలేమని తెలియజేస్తాయని పేర్కొన్నారు. విశ్వ మానవ సమానత్వం మానవ సంబంధాలు మంచిగా ఉండాలని తలంపుతో తాను రచనలు చేసినట్లు ఇకను చేస్తున్నట్లు పేర్కొన్నారు. తను ప్రతిపాదించిన అంశాలు సమాజం, ప్రభుత్వాలు రాబోవు తరాల వారికి మార్గదర్శకం చేసేలా ఉంటాయని అభిప్రాయం పడ్డారు. తద్వారా తన రచనలకు సార్ధకత చేకూరినట్లయితే అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు అల్లాడి ఉమా, ప్రొఫెసర్ ఎం. శ్రీధర్, వెంకటేశ్వర యూనివర్సిటీ ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ కె. సుమకిరణ్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ప్రొఫెసర్ చెన్నారెడ్డి, నరసరావుపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్, తదితరులు ఇనాక్ రచనలపై పరిశోధన పత్రాలను సమర్పించారు.




# నిబద్ధతగల నేత సీఎం జగన్

**గుడివాడ ప్రజల సొంతింటి కల నిజం చేసిన ఘనత సీఎం జగన్ దే...**

**చంద్రబాబు ఒక్క ఎకరా సేకరించినట్లు నిరూపిస్తే రాజకీయాలు నుండి తప్పకుంటా..**

**టీడీపీ నేతలకు ఎమ్మెల్యే కొడాలి నాని సవాల్**



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఒకటీ, రెండూ కాదు రూ. 12వందల కోట్లతో 20వేల మంది గుడివాడ ప్రజల సొంతింటి కలను నిజం చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని ఎమ్మెల్యే కొడాలి వేంకటేశ్వర రావు(నాని) పేర్కొన్నారు. గుడివాడ పట్టణంతో పాటూ గ్రామీణ మండల పరిధిలోని 698 గ్రూపులలోని 6వేల, 932 మంది డ్వాక్రా సభ్యులకు మంజూరైన రూ. 5.62కోట్ల ఆసరా జంబో చెక్కును ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని డ్వాక్రా మహిళామణులకు గుడివాడ స్టేడియంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసిన నిబద్ధతగల నేత సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు. ఎన్నికల తర్వాత హామీలను మర్చిపోయే మోసకారి చంద్రబాబు అని ప్రతీ ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. తొలుత మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా సమైక్య నేతలు స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కొడాలి నానితో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకు నాలుగు విడతలుగా 25వేల, 5వందల కోట్ల రుణమాఫీతో పాటు, 3వేల, 5వందల కోట్ల సున్నా వడ్డీ సొమ్మును ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా సరే మహిళల ఖాతాల్లో జమ చేసిన ఘనత సీఎం జగన్ దేనని కొనియాడారు. 14ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు చేయలేనిది స్వర్గీయ వైయస్సార్, సీఎం జగన్ 5ఏళ్లలోనే చేసి చూపించారాన్నారు. పేదల కోసం ఒక్క ఎకరం కూడా సేకరించని చంద్రబాబు ఏదో ఊడబొడుస్తాడని, ఆపార్టీ నేతలు నిత్యం ఏదేదో మాట్లాడటం సిగ్గుచేటన్నారు. దమ్మూ, ధైర్యం ఉంటే టీడీపీ నేతలు తన సవాల్ స్వీకరించాలని ఎమ్మెల్యే ఛాలెంజ్ చేశారు. గుడివాడ ప్రజల దాహార్తిని తీర్చడానికి నాడు వైయస్సార్ 106 ఎకరాల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకర్ నిర్మించారన్నారు. జగన్ హయాంలో నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకర్లు నిర్మితమవగా, బ్యాలెన్స్ రిజర్వాయర్ నిర్మాణానికి రూ.70 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలియజేశారు. సీఎం జగన్ ప్రజలకు చేసిన మంచిని చూసి ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కొడాలి నాని కోరారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన రెండే రెండు వాగ్దానాలైనా రైతు, డ్వాక్రా రుణమాఫీలను నెరవేర్చకుండా ఇటు రైతుల్ని, మరోవైపు డ్వాక్రా అక్కా, చెల్లెమ్మలను మోసం చేశారన్నారు. అలవిగాని హామీలతో వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని మరోసారి దగా చేసేందుకు మోసకారి చంద్రబాబు, ఆపార్టీ నేతలు మోసపు వాగ్దానాలతో వస్తున్నారని వారిపన్నాగాలను తిప్పికొట్టాలని నియోజక వర్గ ప్రజలను ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎంపీపీ గద్దె పుష్పరాణి, వైస్ ఎంపీపీ బట్టు నాగ మల్లేశ్వరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, మున్సిపల్ కమిషనర్ సుబ్రమణ్యం, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, వైద్య విభాగ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీలాకాంత్, సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు తోట మునిమ్మ, గుడివాడ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు జ్యోతుల సత్యవేణి, అల్లం సూర్యప్రభ, సోషల్ మీడియా కన్వీనర్ తోట రాజేష్, వెంపల అప్పారావు మూడేడ్ల ఉమా, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, వేలాదిగా స్వయం సహాయక సంఘాల మహిళలు, మండలంలోని వైసీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,, అభిమానులు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్




**గన్నవరం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గన్నవరం మండలం, పెద్ద అవుటుపల్లి లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ ఎస్ కె నజ్మ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియా వ్యసనం ఒక మానసిక రుగ్మత, అని సరి అయిన అవగాహనతో ఈ రుగ్మతలను కట్టడి చేయవచ్చు అని అన్నారు. మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, అంతేకాక మనం నిత్యజీవితంలో చాలా మంది విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు బానిసలై పోతున్నారు అని, సరి అయిన అవగాహనతో మాదకద్రవ్యాలను కట్టడి చేయవచ్చు అని, మత్తు మైకంలో చదువుకు దూరమవుతూ విలువైన శక్తిని నిర్వీర్యం చేసుకుంటున్నారు అని, మాదక ద్రవ్య వ్యాసనపరులను గుర్తించి వారిని సంబంధిత పునరావాస కేంద్రాలను సంప్రదించి చికిత్స ద్వారా సాధారణస్థితికి తీసుకురావాలని, ఎవరైనా మాదక ద్రవ్యాల కు బానిసలైన వారిని ముందుగా గుర్తించి, సరి అయిన అవగాహన, కౌన్సిలింగ్, డి అడిక్షన్ సెంటర్లకు పంపించాలని ప్రతి ఒక్కరు తమ వంతు సామాజిక బాధ్యతగా తీసుకుంటే మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించవచ్చు అని అన్నారు. మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియా ప్రభావం మంచికంటే మనకి కీడు ఎక్కువగా చేస్తుంది అని, మత్తు పదార్థాలు మనకి ప్రస్తుత కాలంలో అన్ని ప్రదేశాలలో అందుబాటులో ఉంటున్నాయి అని, వ్యక్తులలో ఒంటరితనం, డిప్రెషన్‌కు సోషల్ మీడియా కారణమవుతుంది. తద్వారా అనేక మందిలో నిద్ర లేమికి కారణమవుతుందని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి. సోషల్ మీడియాతో వచ్చే దుష్ప్రభావాలు – వెనకబడిపోతున్నామనే భయం, ఒంటరితనం, నిరాశ, ఆందోళన, సైబర్ బెదిరింపులు ఉంటాయి అని, సోషల్ మీడియా ప్రతికూల ప్రభావాలను అలవాటును నివారించవచ్చు అని అన్నారు.

అనంతరం జోనల్ కోఆర్డినేటర్ విజయ రాణి మాట్లాడుతూ మానసిక సమస్యలకు విజయవాడ పెజ్జోనిపేట లోని నీతోడు మానసిక వికాసకేంద్రాన్ని ఉచితంగా సంప్రదించవచ్చు అని, ఈ మత్తు పదార్థాల వ్యసనం నుండి బైటకు తీసుకురావడానికి డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చు అని, నూజివీడు మండలం పొనసనిపల్లి లో ఈ చికిత్స అందించేందుకు నవజీవన్ బాల భవన్ ఏర్పాటు చేసిన బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఉన్నాయి అని, ఈ లాంటి సమస్యల తో ఉన్న విద్యార్థులకు, యువతకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9490492020, అని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశా మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, అంతేకాక మనం నిత్యజీవితంలో చాలా మంది విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు బానిసలై పోతున్నారు అని, సరి అయిన అవగాహనతో మాదకద్రవ్యాలను కట్టడి చేయవచ్చు అని, ఈ అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నవజీవన్ బాల భవన్ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో పెద్ద అవుటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ డాక్టర్ ఫిలోమిన, సి హెచ్ ఓ సుప్రియ, ఎంపిహెచ్ఇ జీవ కాంత్, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సమ్మె కాల ఒప్పందాలు అమలు చేయాలి



**నందిగామ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల ధర్నా పిలుపులో భాగంగా నందిగామ మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు 16 రోజులు సమ్మె చేస్తే రాష్ట్ర ప్రభుత్వం సమ్మెకు సంబంధించినటువంటి ఒప్పందాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తా ఉన్నారు.మీరు సమ్మె విరమించిన మూడు రోజుల్లో మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినటువంటి అధికారులు మంత్రులు ఇంతవరకు సమస్య పరిష్కరించకుండా కాలయాపన చేస్తా ఉన్నారు. మా సమస్య పరిష్కరించకపోతే ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని రేపు ఎన్నికలు రాబోతున్నాయి కార్మికులు ఓట్లు కావాలో వద్దో తెలుసుకోవాల్సిన పరిస్థితి మీదే ఇప్పటికైనా సమ్మె కాల ఒప్పందాలను జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సమ్మె కొనసాగించాల్సి వస్తుంది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ హేమమాలిని కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సలికేటి నరేష్, దసవరపు సైదా,నాగరాజు, మాణిక్యం,బేబీ, రుత్తుమ్మ, సంతీష్, జయరాజు, పిచ్చియ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేయాలి




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లాండ్ టైటిలింగ్ చట్టానికి వ్యతిరేకంగా లాయర్లు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 33వ రోజుకు చేరాయి. మంగళవారం లాయర్లకు మద్దతుగా బిజెపి నాయకులు రిలే దీక్షల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు పిన్ని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం అనుసరించడం సరికాదన్నారు. సామాన్య ప్రజలకు ఇబ్బందిగా పరిణమించే జి.ఓ 27/22 ను రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో న్యాయం జరిగే వరకు ప్రజలకు, లాయర్లకు బిజెపి పార్టీ, నాయకులు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అన్నం సాయి, గుమ్మడి సాంబశివరావు, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, కిషోర్, బోయిన్ వుయ్యూరు, కె.మణియా దవ్, జి. సాంబశివరావు, అడ్వకేట్ ఎం.ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రిక్షాలకు టాప్ కవర్లు పంపిణీ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వినర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు రిక్షా కార్మికులకు రిక్షాల టాప్ కవర్లను పంపిణీ చేశారు. మంగళవారం అవనిగడ్డ 6 వ వార్డులోని శ్రీరామ వెల్ఫేర్ సోసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రిక్షా టాప్ కవర్లపై అవినీతి అంతం మన అందరి కర్తవ్యం, తాగుడికి బానిస కావద్దు... జీవితాలు నాశనం చేసుకోవద్దు, ఓటే నీ ఆయుదం.. ఓటరా మేలుకో అంటూ టాప్ కవర్లపై ముద్రించిన కవర్లను యువతకు స్ఫూర్తి దాయకమైన స్వామి వివేకానంద చిత్రపటంతో కలిగిన ఫెక్సీలను అందచేశారు. విశ్రాంత సోషల్ వెల్ఫేర్ అధికారి పుట్టి కృష్ణుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో తరిస్తున్న వ్యక్తి శ్యామ్ కిషోర్ నాయుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు మునిపల్లి వెంకటేశ్వరరావు, సాయి సందీప్, రిక్షా కార్మికులు కొక్కిలిగడ్డ ప్రసాద్, కైతేపల్లి సాల్మన్, కూతాడ వెంకటేశ్వరరావు, మునావత్తు నాగేశ్వరరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్‌పై కేసు కొట్టివేత




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కులం పేరుతో దూషించారని, వేధించారని ఆర్టీసీ డిపో మేనేజర్ పై మహిళా కండక్టర్ పెట్టిన కేసును విచారణ అనంతరం కొట్టివేస్తూ కృష్ణాజిల్లా పదోవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వి.నరసింహమూర్తి మంగళవారం తీర్పు చెప్పారు. గతంలో గుడివాడ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పనిచేసి ప్రస్తుతం అనంతపురం జిల్లా ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న మండి బాలాజీ దయాల్ (55)పై గుడివాడ ఆర్టీసీ డిపోలో మహిళా కండక్టర్ గా పని చేస్తున్న బట్టు స్వాతి(30) ఇతర మహిళ కండక్టర్లు తో కలిసి 2020 ఫిబ్రవరి నెలలో ఎస్సీ ఎస్టీ చట్టప్రకారం ఫిర్యాదు చేయగా ఆ కేసును అప్పటి మచిలీపట్నం డి.ఎస్.పి, ఎండి. మహబూబ్ బాషా దర్యాప్తు చేశారు. 18 మంది సాక్షులతో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో ప్రాసిక్యూషన్ తరపున విచారించిన సాక్షులు చెప్పిన సాక్ష్యం ప్రకారం నిందితులపై నేరం రుజువు కాకపోవడంతో న్యాయమూర్తి కేసు కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. నిందితుడు తరపున న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ, కమిలి విజయ్ కుమార్, మద్దాల సువర్ణ రాజు కేసు వాదించారు.

## అరుదైన గర్భాశయ క్యాన్సర్‌కు ఏవోఐలో విజయవంతంగా చికిత్స



**విజయవాడ మేజర్ న్యూస్ :** గర్భాశయ క్యాన్సర్లలో అతి అరుదుగా, అంటే కేవలం ఐదు శాతం కంటే తక్కువ మాత్రమే కనిపించే ప్రాణాంతకమైన గర్భాశయ లియోమయోసార్కోమా కేసుకు విజయవంతమైన చికిత్సతో ఆంకాలజీ రంగంలో మహోన్నత మైలురాయిని మంగళగిరిలోని ఏఓఐ సాధించింది. పొత్తికడుపు పెరగడం, ఒక నెల నుంచి నొప్పి సమస్యలతో 47 ఏళ్ల ఓ మహిళ హాస్పిటల్ కు వచ్చారు. ఆమెకు పరీక్షలు చేసిన తర్వాత, ఎంఆర్ఐ పరీక్షల్లో ఆమె గర్భాశయంలో పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించారు. బయాప్సీ ఫలితాలు గర్భాశయం యొక్క లియోమయోసార్కోమాగా నిర్ధారించాయి. ల్యూకోసైటోసిస్, హైపోఅల్బుమినిమియా, రక్తహీనత, ఎలక్ట్రోలైట్ సరిగా లేకపోవటంతో పాటుగా అంతకు ముందే ఆమెకు హెమి ఆర్థోప్లాస్టి జరగటం వంటి కారణాలు పరిగణనలోకి తీసుకుని, ఈ రోగికి చికిత్స సవాలుగా నిలిచింది. మంగళగిరి ఏవోఐలోని డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ కళ్యాణ్ నేతృత్వంలోని వైద్య బృందం, రోగికి విజయవంతంగా చికిత్సానందించింది. అరుదైన, తీవ్రమైన క్యాన్సర్లకు చికిత్స చేయడంలో ఏఓఐ మంగళగిరి సామర్థ్యాలను ఈ ఘనత హైలైట్ చేస్తుందని, ఈ ప్రాంతంలో ఆంకాలజీ సంరక్షణను అభివృద్ధి చేయడంలో ఏవోఐ నిబద్ధతను ఇది ప్రదర్శిస్తుందని ఏవోఐ రీజినల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు.

## ఉద్యోగాల భర్తీకి దరఖాస్తు చేసుకోండి



15వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా స్త్రీ, శిశు సంక్షేమం, సాధికారత అధికారి

జి.ఉమాదేవి

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నడుస్తున్న వన్ స్టాప్ సెంటర్‌లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిపై పనిచేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమం, సాధికారత అధికారి జి.ఉమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంటర్ అడ్మినిస్ట్రేటర్-1, కేసు వర్కర్-2, సైకో-సోషల్ కౌన్సెలర్-1, పూర్తిస్థాయి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన ఆఫీస్ అసిస్టెంట్-1, మల్టీ పర్పస్ స్టాఫ్/కుక్-3, సెక్యూరిటీ గార్డ్/నైట్ గార్డ్-3 ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు. ఆసక్తిగల అభ్యర్థులు ntr.ap.gov.in నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకొని.. పూర్తిచేసిన దరఖాస్తుకు గెజిటెడ్ అధికారితో అటెస్ట్ చేయించిన ధ్రువపత్రాల నకళ్లను జతచేసి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, డోర్ నెం: 6-93, కార్మెల్ చర్చి ఎదురు రోడ్, కానూరు, విజయవాడలో ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గం. లోపు సమర్పించాలని సూచించారు.

## కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మంగళవారం కలెక్టరేట్‌లోని చాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈ వో డా. ఆర్ సి ఆనంద్ కుమార్ ఇటీవల బదిలీల్లో భాగంగా కృష్ణా జిల్లాకు వచ్చిన డిప్యూటీ సీఈవో మర్యాద పూర్వకంగా కలిశారు.

## బూతు లెవెల్ ఆఫీసర్లతో కమిషనర్ సమీక్ష



**నందిగామ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం ఏఈఆర్ఓ అయినటువంటి మునిసిపల్ కమిషనర్ కే.హేమమాలిని గౌరవ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొత్తగా విడుదల అయిన ఓటర్ల జాబితాలో ఓటర్లు తమ పేరు ఉందో లేదో చూసుకోవచ్చునని ఏవైనా తప్పులు ఉన్నప్పటికీ సరి చేసుకోవాలని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం 6, ఓట్ల తొలగింపు కోసం ఫారం 7 ఓటరు జాబితాలో మార్పు చేర్పులు, సవరణల కోసం ఫారం 8 లను సమర్పించాలని కోరారు. ఇంకను ఏమైనా సందేహాలు నివృత్తి కొరకు కార్యాలయంలో సంప్రదించవలసినది గా తెలిపారు. ఈ కార్యక్రమములో సూపర్ వైజర్లు ఫణి శ్రీనివాస రావు, ప్రసాద్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఎంపీ బాలశౌరిని విమర్శించే స్థాయి పేర్నికి లేదు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరిని విమర్శించే స్థాయి పేర్ని నానికి లేదని జనసేన నాయకులు గుడివాక శేషుబాబు అన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లా డుతూ బాలశౌరి పై పేర్ని నాని విమర్శలను శేషుబాబు తీవ్రంగా ఖండించారు. కేంద్రం దగ్గర అనుమతులు, నిధులు తెచ్చి బాలశౌరి బందరు పోర్ట్ నిర్మిస్తుంటే తానే కట్టిస్తున్నట్లు ఫోటోలు దిగటం పేర్ని నానికే చెల్లిందన్నారు. బాలశౌరి కృషితోనే బందరు పోర్ట్ వచ్చిందన్నారు. వైఎస్ఆర్, జగన్ వేవ్ ఉన్నప్పుడు మినహా ఏనాడూ గెలవని పేర్ని నాని బందరు పట్టణాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఎంపీ బాలశౌరి నిధులతో వంతెన మంజూరు చేస్తే ఎంపీని పిలవకుండా అధికారులు ఎమ్మెల్యే, షాడో ఎమ్మెల్యేలతో శంకుస్థాపన చేయించటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొప్పన భాను, నియోజక వర్గ కాపు సంక్షేమ సేన అధ్యక్షులు ముమ్మారెడ్డి వెంకట కృష్ణారావు, వార్డు మెంబర్లు అడపా ప్రభాకర్, కమ్మిలి సాయి భార్గవలు, జన సైనికులు పప్పుశెట్టి శ్రీను, కోసూరి అవినాష్, తుంగల నరేష్, రాజేష్, పవన్ కళ్యాణ్, రవి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాని మర్యాదపూర్వకంగా కలిసిన ఎక్సైజ్ సూపర్డెంట్ ఆవులయ్య

**మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా ఏపీను తీర్చిదిద్దేలా సీఎం జగన్ చర్యలు**

**ఎమ్మెల్యే కొడాలి నాని**



**గుడివాడ, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఏ.ఆవులయ్య ఎమ్మెల్యే కొడాలి నానిను ఆయన స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. నూతన సూపర్డెంట్ ఆవులయ్యతో ఎమ్మెల్యే నాని కొద్దిసేపు మాట్లాడారు. మాదకద్రవ్య రహిత ప్రాంతంగా ఏపీను తీర్చి దిద్దడంలో సీఎం జగన్ చేస్తున్న కృషిలో పోలీస్, సెబ్ శాఖల సమన్వయంతో జిల్లాలో ఎక్సైజ్ శాఖ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే సూచించారు. అక్రమ మద్యాన్ని నియంత్రించడంలో సచివాలయ మహిళా పోలీసుల సేవలనూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నాని సూపర్డెంట్ అన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను కలిసిన తహసీల్దార్ రాజ కిషోర్



**నందిగామ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌లను వీరులపాడు మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.రాజకిషోర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజల మన్నలను పొందాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ.. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా పనిచేయాలని ఆదేశించారు. వీరులపాడు మండలంలో తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన రాజ కిషోర్ మండలంలోని రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.



# నందం రామారావుకు జీవన సాఫల్య పురస్కారం





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఒక వ్యక్తి జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే దానికి ఆ వ్యక్తి యొక్క తపన, అంకిత భావం, కఠోర పరిశ్రమ, క్రమశిక్షణ కలగలిపి ఉంటాయానటంలో ఎటువంటి సందేహం ఉండదు. ఎంచుకున్న వృత్తినే దైవంగా భావించి పనిచేసే వారు కొందరు. అలా వృత్తి నే దైవంగా భావించి పనిచేసే అతి కొద్దిమందిలో నందం రామారావు ఒకరు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, ప్రవాసాంధ్ర తెలుగు సంఘం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాషా వికాసానికి నందం రామారావు అనన్య సేవలకు గుర్తింపు గా తెలుగు భాషా రత్న జీవన సాఫల్య పురస్కారం తో సత్కరించింది. చేనేత కుటుంబంలో జన్మించిన నందం రామారావు కథ, నవల రచయిత గా సుప్రసిద్దులు. ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, స్వాతి వారపత్రికలలో దాదాపు 40 కథలు,15 వరకు నవలలు ప్రచురించబడ్డాయి. సుమారు 16వరకు నాటికలు రేడియోలో ప్రసారం కాబడ్డాయి. పెడనలో చేనేత కార్మికులను చేరదీసి స్వీయ దర్శకత్వం లో మరో మొహంజదారో, కుందేటి కొమ్ము వంటి నాటికలను, ఆది విష్ణు రాసిన నాటికలు ప్రదర్శించారు. కళావేదిక స్థాపించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చేనేత కార్మికులు కళల పట్ల ఆసక్తి చూపించే విధంగా విశేష కృషి చేసారు. రామారావు కథ మాటలు వ్రాసిన టెలిఫిలిమ్స్ దాదాపు 10 వరకు హైదరాబాద్ దూరదర్శన్ లో ప్రసారం జరిగాయి. ఆయన వివిధ పత్రికలలో వ్రాసిన కథలు సంపుటి – నవరత్నాలు, ఆంధ్ర జ్యోతి లో ప్రచురించిన నీలిమేఘం నవల త్వరలో ఆవిష్కరింప కానున్నాయి. అయన వ్రాసిన నందనవనం నవల అమెరికా తెలుగు పోటీలలో బహుమతి సాధించింది. నందం వ్రాసిన కథలు చదివిన దర్శక రత్న దాసరి నారాయణ రావు సినిమా కథా చర్చలలో పాల్గొనే అవకాశం కల్పించారు. దాసరి ప్రోత్సాహంతో ఉదయం దినపత్రిక లో పాత్రికేయ ప్రస్థానం ప్రారంభించిన నందం ఆరోజు నుంచి ఈరోజు వరకు నాలుగు దశాబ్దాలకు పైగా పలు తెలుగు దిన పత్రికలలో విలేకరి గా పని చేసి ప్రస్తుతం ఆంధ్ర ప్రభ దిన పత్రికలో మచిలీపట్నం స్టాఫ్ రిపోర్టర్ గా పని చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ అధికార తెలుగు భాషా సంఘం అధ్యక్షులు పి విజయ్ బాబు, ప్రెస్ అకాడమీ పూర్వ అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాస రావు, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, ప్రముఖ సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ రాజశేఖర్, ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రవాస ఆంధ్రుల కమిటీ చైర్మన్ మేడపాటి వెంకట్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయాన్ని దర్శించిన ఆర్.ఎస్.ఎస్ నేత



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అతి ప్రాచీనమైన లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయాన్ని ఆరోగ్య భారతి, అఖిల భారతీయ సంఘటన కార్యదర్శి డా॥ అశోష్ కుమార్ లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. 'ఆర్.ఎస్.ఎస్ భూపాల్ ) డా॥ అశోక్ కుమార్ వార్నేయా మంగళ వారం దివిసీమలోని నాగార్జున సేవా సమితి కార్యక్రమాలను పరిశీలనకు వచ్చిన ఆయన ఆలయ ప్రాముఖ్యతను తెలుసుకుని ఆలయంలోని శిల్పకళ వైభవాన్ని స్వయంగా పరిశీలించారు. దాదాపు 12 సంవత్సరాల క్రితం చోళ రాజులు నిర్మించిన ఆలయం కావడంతో ప్రాముఖ్యతను గుర్తించి రావడం జరిగిందన్నారు. ఆయన వెంట ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాల ప్రచార ప్రముఖ్ కుమార స్వామి, నాగార్జున సేవాసమితి ప్రముఖ్ డా॥ మురళీకృష్ణలు ఉన్నారు.



## లీగల్‌సర్వీస్ అథారిటీ సెక్రటరీకి న్యాయవాదుల సన్మానం

**నందిగామ, జనవరి 6, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ రామకృష్ణయ్య నందిగామ సబ్ జైలు విజిట్ చేశారు.నందిగామ సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మీరాజ్యం,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ షేక్ రియాజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం రేష్మ సబ్ జైల్ పరిశీలించారు. నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీని శాలువాతోను సన్మానించి నూతన కోర్టు భవనమును వివరించి త్వరలో ఓపెనింగ్ తేదీని ఫిక్స్ చేయుటకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జికి వివరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొబ్బిళ్ళ పాటి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పి ప్రకాష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ షేక్ అజాద్, ఏజిపి మట్టా ప్రసాద్,న్యాయవాదులు కొమ్మినేని మౌళేశ్వరరావు కొనకంచి శ్రీనివాసరావు, ఫణి కుమార్, సిహెచ్ రవికుమార్ వేల్పుల ప్రభాకర్ రావు వేల్పుల స్వామి తదితరు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయాల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే.చంద్రశేఖరరావు జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్, పంటల ఈ కేవైసీ, ధాన్యం సేకరణ, చెరువుల భర్తీ, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవలే కొత్తగా తహసిల్దార్లు, ఎంపీడీవోలు చేరారని వారి పరిధి ఏమిటో వారికి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం జిల్లాలో నవరత్నాలు–పేదలందరికీ ఇల్లు పథకం కింద లబ్ధిదారుల ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో జరగవలసి ఉందన్నారు. అయితే కొన్ని చోట్ల డేటా వివరాలు లేనందున ఇంకా మొదలు కాలేదన్నారు. జిల్లాలో 85 వేల మంది లబ్ధిదారులకు గాను ఇప్పటివరకు 10,700 రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. తహసిల్దార్లు ఎంపీడీవోలు మునిసిపల్ కమిషనర్లు వారి పరిధిలో ఉన్న గ్రామ వార్డు సచివాలయాలను సందర్శించి అక్కడ రిజిస్ట్రేషన్ పనులు ఎలా జరుగుతున్నాయి గమనించాలని, ఏమైనా సమస్యలు ఉన్నాయా తెలుసుకుని తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. పంటల ఈకేవైసీ పురోగతి 60 శాతం వరకు పూర్తి చేశారని గ్రామ వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలు ఈ–కేవైసి పై ప్రత్యేక దృష్టి సారించి మరింత పురోగతి సాధించాలన్నారు. ఇందులో నిర్లక్ష్యంగా ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పని హెచ్చరించారు. ధాన్యం సేకరణలో మరింత పురోగతి సాధించాలన్నారు. బంటుమిల్లి, కుత్తి వెన్ను మండలాల్లో చివరి వరకు నీరు అందాల్సి వుందన్నారు. నీరు వృధా కాకుండా అన్ని సమర్ స్టోరేజ్ ట్యాంకులను నింపుకోవాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం పనికిరాదని స్పష్టం చేశారు. డ్రైనేజీ కాలువల్లో తూడు తొలగించడం లేదని తన దృష్టికి వచ్చిందని ఇందుకోసం ఇప్పటివరకు ఎన్ని టెండర్లు పిలిచామని, అందులో ఎన్ని చోట్ల పనులు జరుగుతున్నాయని, టెండర్లు పిలిచిన ఎక్కడ పనులు జరగడం లేదో వాటి వివరాలు వెంటనే అందజేయాలని కలెక్టర్ జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలని, దీనిపై సంబంధిత ఎంపీడీవోలు సంపూర్ణ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఆర్డీవోలు, తహసీల్దారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, డియెల్డిఓ లుతదితర అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరిపిస్తాం




మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి నియోజకవర్గం, రేవేంద్రపాడు గ్రామంలో నారా లోకేష్ సహకారంతో, తెలుగుయువత నాయకులు కాసర్ల జస్వంత్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్ ను నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన సందర్భంగా ప్రారంభించారు. క్యాంటీన్ ఏర్పాటు చేసిన జస్వంత్, నిర్వాహకులను భువనేశ్వరి అభినందించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడానికి స్వర్గీయ నందమూరి తారకరామారావు రూ.2కే కేజీ బియ్యం పథకాన్ని తీసుకొచ్చారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లుగా భావిం చిన ఎన్టీఆర్ గుర్తుగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు 2018లో అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. ఒక్క ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 368 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. పేదవాళ్లు కేవలం రూ.5తో తమ ఆకలి తీర్చుకోవడానికి అన్న క్యాంటీన్లు ఎంతో సహకరించాయి. ఒక్కో క్యాంటీన్లో రోజుకు వెయ్యి మంది భోజనం చేసేవారు. రాష్ట్రవ్యాప్తంగా 2.25లక్షల మంది భోజనం చేసేవారు.అన్నదానం మహాదానం అనేది చంద్రబాబు, తెలుగుదేశంపార్టీ ఉద్దేశం. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను అడ్డగోలుగా మూసేసి పేదవాళ్ల పొట్ట కొట్టింది. నేటికీ రాష్ట్రంలో 140 అన్న క్యాంటీన్లను టీడీపీ కార్యకర్తలు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు నడుపుతూ పేదల ఆకలి తీరుస్తున్నారు. అన్నదాతలందరికీ నా కృతజ్ఞతలు. జగన్ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసే నాటికి రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో 7.25కోట్ల మంది ప్రజలు భోజనం చేశారు. కుప్పంలో చంద్రబాబు, మంగళగిరిలో నారా లోకేష్ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం అడ్డుపడింది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడా తగ్గకుండా పేదల ఆకలి తీరుస్తున్నారు. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరిపించేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని భువనేశ్వరి అన్నారు.

# దుగ్గిరాల మండల గ్రామాల్లో పర్యటించిన నారా భువనేశ్వరి

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారం దుగ్గిరాల మండల గ్రామాల్లో పర్యటించారు. తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు సమయంలో గత ఏడాది మృతి చెందిన కుటుంబాలను నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరిట కుటుంబ సభ్యులను పరామర్శించారు. దుగ్గిరాల గ్రామానికి చెందిన క. కన్నెగంటి మోహన్ రావు కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తదుపరి మూడు లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు .అదేవిధంగా మండలంలోని శృంగారపురం గ్రామానికి చెందిన శృంగారపాటి శౌరి మృతి చెందడంతో



ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తదనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు మూడు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండల సభ్యురాలు పంచుమర్తి అనురాధ, మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీ అనిత పార్టీ నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు గూడూరు వెంకటరావు. పొన్నం సాంబశి వరావు జంపాల కుసుమకుమారి. పి .వెంకట అప్పారావు ,నందిపాటి జోగారా వు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు నాయుడు సీతయ్య, వల్లూరి నరసింహరావు, మొవ్వ చంద్రం ,పెందుర్తి రవికాంత్ పెందుర్తి , యే ళ్ళ జయలక్ష్మి ఎలవర్తి అంకమ్మరావు, ఏం.ఆంజనేయులు, తోటకూర సీతాం ామయ్య, నర్రా శ్రీనివాసరావు గద్దె వాసు, ఉ న్నం ఝాన్సీ రాణి, నిమ్మగడ్డ నాని. ఎన్. రవి పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం 7వ వార్షికోత్సవ వేడుకలు



గుంటూరు, మేజర్ న్యూస్ : గోరంట్ల గ్రామంలోని శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం 7వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ పర్యవేక్షణలో ఈ నెల 4వ తేదీన పంచామృతాభిషేకంతో మొదలై, అష్టోత్తర శతనామావళి కుంకుమార్చనతో ప్రత్యేక పూజ, అన్నదాన కార్యక్రమాలతో వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్, రాష్ట్ర దేవాదాయ శాఖ సలహా దారుడు జ్వాలాపురం శ్రీకాంత్ లు మంగళవారం ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ సమ యం ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు దైవ కార్యక్రమాల్లో పాల్గొ నటం వలన ఎంతో ఉపశమనం లభి స్తుందని, మనకు అందుబాటులో ఉన్న దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా చేయూతనం దించాలన్నారు. గోరంట్ల లోని దేవాలయాల అభివృద్ధికి యర్రంశెట్టి వేణుగోపాల్ నిరంతర శ్రామికునిలా శ్రమిస్తున్నారని, గ్రామస్తు లను, సహచర మిత్రులను కలుపుకుంటూ, దేవాలయాల అభివృద్ధి చేపట్టటం చాలా గొప్ప సేవ అని కొని యాడారు. చిన్న, పెద్ద తేడా లేకుండా దేవాలయా లోని పనులకు అందరు కలసి రావటం ఏంతో సంతోషకరమైన విషయమన్నారు. యర్రంశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ గోరంట్ల గ్రామ అభివృ ద్ధికి అందరూ సహకరించటం మంచి పరిణా మమని అన్నారు. భవిష్యత్ లో గ్రామ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందచేస్తానని హామీ ఇచ్చారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు, గ్రామస్తులకు వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో XXX సోప్స్ అధినేత అరుణాచలం మాణిక్యవేల్, కంచర్ల ఆంజనేయులు, యర్రంశెట్టి సూరి, డా. కంతా జగదీష్, తాళ్ళ నాగరాజు, వేద సీడ్స్ జీఎం తోట రంగారావు, డీజీఎం దావులూరు నాగబాబు, తేలప్రోలు వెంకట్రావు, గాజుల సాయిరాం, పలు రాజకీయ పార్టీ నాయకులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డిఆర్ఓ ను కలిసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లాలో నూతనంగా విధుల్లో చేరిన గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా ని కలిసి మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు మి దృష్టికి వచ్చినప్పుడు పరిష్కరించాలని కోరారు. అలాగే వచ్చే 2024 సాధారణ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఖజానా శాఖ ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఆమె స్పందించి తప్పనిసరిగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఈ ఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, మహిళా విభాగం జిల్లా నాయకులు హేమలత, షబానా సుల్తానా, నీలిమా, లీలా బాయి, ఖజానా శాఖ ఉద్యోగులు శ్రీనివాసరెడ్డి, రోజా, శర్మ, ఓపియస్ సాధన సమితి డిప్యూటీ కోఆర్డినేటర్ నాగరాజు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా కేంద్రంగా భాసిల్లుతున్న గుంటూరు



గుంటూరు, మేజర్ న్యూస్ : క్రీడలకు గుంటూరు నగరం కేంద్రంగా మారుతుందని రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. మంగళవారం గత నెల జనవరి 19,20 , 21 వ తేదీలలో రాజస్తాన్లో జరిగిన నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2023-24 నందు మెడల్స్ సాధించిన గుంటూరు నగరానికి చెందిన కె.జగదీశ్వరి జూనియర్స్ విభాగంలో గోల్డ్ మెడల్ మరియు జె.దేశ్ ముఖ్ సినిఒర్స్ విభాగంలో బ్రాంజ్ మెడల్స్ సాధించినందున వారు నగర మేయర్ ను సంపత్ లోని వారి క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలువగా మేయర్ గారు వారిని అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరానికి చెందిన కె.జగదీశ్వరి తైక్వాండో జూనియర్స్ విభాగంలో గోల్డ్ మెడల్ మరియు జె.దేశ్ ముఖ్ సినియర్స్ విభాగంలో బ్రాంజ్ మెడల్స్ సాధించుట ఎంతో అభినందించతగ్గ విషయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కూడా రాష్ట్రంలోని మారుమూల గ్రామాలలోని యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయుటకు ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని, దీని ద్వారా ఎంతో మంది క్రీడాకారులు గ్రామాలలో తమ ప్రతిభను చాతుకున్నారని, గుంటూరు నగరం నుండి కూడా ఎంతో మంది క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. అలాగే జగదీశ్వరి, దేశ్ ముఖ్ భవిష్యత్ లో ఎన్నో ఛాంపియన్ షిప్ ల యందు పాల్గొని అత్యుత్తమ పతిభ కనబరచి గోల్డ్ మెడల్స్ సాధించి, గుంటూరు నగరానికి మంచి పేరు సాధించాలని ఆకాక్షించారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్లు అందుగుల సంతోష్, సాదు ఉమామహేశ్వరి రాజేష్, గేదెల నగరంగమని రమేష్, పార్టీ నాయకులు కంతేటి శ్యాం, కోచ్ లు రంగా, వలి విద్యార్థులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటే కఠిన చర్యలు



గుంటూరు, మేజర్ న్యూస్ : భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించాలని, ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జనవరి 22 తర్వాత అందిన ప్రతి ఫారంను సూపర్వైజరి అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి ఆమోదం కోసం ఫార్వర్డు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు తగిన విధంగా అధికారులకు విధులు కేటాయిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాల్లో అందించిన ఫిర్యాదులు, అర్జీలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, క్షేత్ర స్థాయి పరిశీలనకు బిఎల్ఓలకు పంపాలని ఆదేశించారు. గత వారం రోజుల కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం నుండి 1143, పశ్చిమ నియోజకవర్గం నుండి 1645 వివిధ ఫారాలు అందాయని, వాటిని ఆయా బిఎల్ఓలు ఎన్నికల నిబంధనల మేరకు పరిశీలించాలని, సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేస్తారని పేర్కొన్నారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, ఏఈఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, డి.వెంకట లక్ష్మి, ప్రదీప్ కుమార్, సూపరిండెంట్లు సాంబశివరావు, ప్రసాద్, పద్మ, రాజకీయ పార్టీలైన టిడిపి నుండి ఓంకార్, వైఎస్సార్సీపి నుండి జాన్ బాబు, బిఎస్పి నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కరావు, అమ్ ఆద్మీ నుండి సేవకుమార్, కాంగ్రెస్ నుండి జాని భాష పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎంపీ వల్లభనేని బాలశౌరి మానవత్వం చాటుకున్నారు. ఆదివారం నాడు జనసేన పార్టీలో చేరేందుకు ఎంపీ బాలశౌరి ర్యాలీగా వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు జనసేన యువకులను విజయవాడ నుంచి ఎదురుగా వచ్చిన కారు ప్రమాదవశాత్తు కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో చుండూరి త్రినాథ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడగా.. పవన్ అనే మరో యువకుడు స్వల్పంగా గాయపడ్డాడు. బాధితులు ప్రస్తుతం గుంటూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపీ బాలశౌరి మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఇద్దరు బాధితులను పరామర్శించారు. ఘటనకు జరిగిన తీరు గురించి తెలుసుకున్నారు. అనంతరం బాధితుల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి ధైర్యంగా ఉండాలని, అన్నీ తాను చూసుకుం టానని ఎంపీ బాలశౌరి హామీ ఇచ్చారు. అదేవిధం గా జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్‌తో మాట్లాడి బాధితులకు ఇప్పటి వరకు ఏ విధమైన చికిత్స చేశారు అన్న వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు వైద్యం అందించేందుకు ఆసుపత్రిలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. దీనిపై స్పందించిన సూపరింటెం డెంట్ బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నా మని ఆసుపత్రి లో అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. వారికి ఎలాంటి ఇబ్బం ది లేకుండా చూసుకోవాలని ఎంపీ బాలశౌరి సూచించారు. ఎప్పటికప్పుడు బాధితుల చికిత్సకు సంబంధించి తనకు వివరాలు తెలియజేయాలని కోరారు. చివరిగా మీడియాతో మాట్లాడిన ఎంపీ బాలశౌరి.. ర్యాలీ పాల్గొన్న యువకులు రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంఘటన తనని కలచివేసిందని ఎంపీ బాలశౌరి అన్నారు. బాధితుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎంపీ తెలియజేశారు.

**బాధితులకు రూ.70వేల ఆర్థిక సాయం..**

ఆపదలో ఉన్న ప్రతి జనసేన కార్యకర్తకు అండగా ఉంటానని ఎంపీ బాలశౌరి హామీ ఇచ్చారు. ర్యాలీలో గాయపడిన చుండూరి త్రినాథ్, పవన్ కుటుంబ నేపథ్యం అంతంతమాత్రం కావడంతో ఎంపీ బాలశౌరి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం త్రినాథ్‌కు రూ.50వేలు, పవన్‌కు రూ.20వేలు సాయం చేశారు. అవసరమైతే బాధిత యువకులను ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటానని వారికి భరోసా కల్పించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చిన తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఎంపీ బాలశౌరి బాధితుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఎంపీ గారి వెంట గుంటూరు తూర్పు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి నేరెళ్ల సురేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లిక, 56 డివిజన్ అధ్యక్షులు పులిగడ్డ నాగేశ్వరరావు, నగర కార్యదర్శి త్రిపురకుమార్, నాయకులు బండి ప్రభు, బిట్రగుంట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఓటర్ కార్డులు అడిగుతున్న వాలంటీర్లను నిలదీయండి - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతున్న వైసిపి నేతలు ఇప్పుడు బరి తెగించి వాలంటీర్ల ద్వారా ఓటర్ కార్డులు అడిగుతున్నారని, అప్పటికే పార్టీ, కులాల వారిగా వారిని ధ్రువికరించుకొని టిడిపి సానుభూతిపరుల ఓటర్లను తొలగించే దుష్టపన్నాగానికి వైసిపి ఒడిగట్టిందని, కాబట్టి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు ఎవరు కుడా వాలంటీర్లకు ఎటువంటి సమాచారం ఇవ్వదని, ముఖ్యంగా ఓటర్ కార్డులను ఇవ్వదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూ.. ఓటమికి చరమాంకంలో ఉన్న వైసిపి ఏదో మాదిరిగా గెలవాలని కుయుక్తులకు పాల్పడుతున్నదని, డబ్బులు పెట్టి గెలవాలని భావిస్తున్నారని ప్రజాస్వామ్యంను అపహాస్యం చేయటం పరిపాటిగా మారిపోయిందని ప్రజలకు శ్రీరామ రక్షలాంటి ఓటును కుడా తొలగించాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నారని, అందుకు బలం చేకూరే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నిసార్లు హెచ్చరించిన కుడా అధికారుల వైఖరిలో మార్పు రావటం లేదని, కొత్త ఓటర్ జాబితా లో డబల్ ఎంట్రీలు, డెత్ ఓట్లు ఇప్పటికి ఉన్నాయని కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కొత్తగా చిలకలూరిపేట నుండి కుడా కొత్తగా ఓట్లను పశ్చిమలో చేర్చుతున్నారని, దీని వెనుక ఉన్న అసలు కుట్ర కోణాన్ని అతి త్వరలో చేదిస్తామని కోవెలమూడి రవీంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, ఈరంటి వర ప్రసాద్, మానం శ్రీని వాస్, కొమ్మినేని కోటేశ్వరావు,కసుకుర్తి హనుమం తరావు, రాజీవ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం**

గుంటూరు జిల్లా టీడీపీ కార్యలయంలో నియోజకవర్గ ఇంచార్జి కోవెలముడి రవీంద్ర (నానీ) ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగినది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి క్లస్టర్‌లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఓటర్ జాబితా పరిశీలన, బాబు ష్యూరిటీ – భవిష్యత్ కు గ్యారెంటీ, టెలిగ్రామ్ బాట్, మన టీడీపీ యాప్ గురించి వారికి శిక్షణ ఇవ్వటం జరిగింది. ట్రైనర్స్ రావిపాటి సాయి కృష్ణ, చింతకాయల వెంకటసాయి, పంచుమర్తి శేషు లు వారికి శిక్షణ ఇచ్చారు.

# పొన్నూరు అర్బన్ లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం





పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 వైద్య శిబిరం జరిగింది. కంటి, ప్రసూతి, గుండె తదితర జబ్బులకు వైద్య సిబ్బంది రోగులకు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యశాల డాక్టర్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో 300 వందల మంది రోగులకు చికిత్స అందించామన్నారు. అన్ని పరీక్షలతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేశామన్నారు.

# షర్మిల యాత్రను జయప్రదం చేయండి.... జక్కా రవీంద్రనాథ్



పొన్నూరు మేజర్ న్యూస్ : పదేళ్లుగా ప్రాంతీయ పార్టీల పదవీకాంక్షకు బలిపశువుగా మారిన ఆంధ్రుల ఆకాంక్షలకు భరోసా కల్పించటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్ షర్మిల రెడ్డి చేస్తున్న రాష్ట్ర పర్యటనల నువ్వు జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ జక్కా రవీంద్రనాథ్ తెలిపారు. షర్మిల పర్యటనలో భాగంగా 7వ తేదీన అనగా బుధవారం సాయంత్రం 5 గం'లకు బాపట్ల పట్టణంలో భారీ రోడ్డుషో మరియు 8వ తేదీ ఉదయం 10 గం'లకు తెనాలి తాలూకా కొలకలూరు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించబడును. కావున నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు, వైయస్ రాజశేఖరరెడ్డి అభిమానులు మరియు ప్రజాస్వామ్యవాదులు ఈ రెండు కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పొన్నూరు ఆటోనగర్ ఏర్పాటు ఒక బూటకం



పొన్నూరు మేజర్ న్యూస్ : ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టి ఆటోనగర్ ఏర్పాటు విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తెరపైకి తెచ్చినట్టు తెలుగుదేశం పార్టీ నాయకులు దుయ్యబట్టారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఏపీఐఐసీ అనుమతులు లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా ఓ ప్రైవేటు వ్యక్తుల రెండు ఎకరాల భూమిలో ఏ విధంగా ఆటోనగర్ ఏర్పాటు చేస్తారని వారు నిలదీశారు. నాలుగున్నర ఏళ్లుగా తాత్సారం చేస్తూ వచ్చిన ఆటోనగర్ ఏర్పాటు గత సంవత్సరం భావనారాయణ స్వామి దేవస్థాన 20 ఎకరాల భూములలో ఆటోనగర్ ఏర్పాటు చేస్తున్నట్లు అనుమతులు సైతం వచ్చినట్టు స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆటోనగర్ కార్మికులకు మోసం చేశారని, తిరిగి ఎన్నికలు సమీపిస్తుండటంతో వారిని మభ్య పెట్టేందుకు ఆటోనగర్ విషయం తెరపైకి తెచ్చారని దీన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వారు ఆరోపించారు . సరైన రీతిలో ఆటోనగర్ ఏర్పాటు చేయడం ద్వారా ఆటోనగర్ కార్మికులకు న్యాయం చేసేందుకు మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు . కల్లబొల్లి మాటలతో కాలం గడిపే నాయకులను రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెబుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదాల వెంకటేశ్వరరావు, బుర్రు రామారావు, షేక్ బాజీ సాహెబ్, పఠాన్ ఫిరోజ్ ఖాన్, అహ్మద్ ఖాన్, బండ్లమూడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అర్బన్ సీఐ భాస్కర్



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలనుమంగళవారం అర్బన్ సిఐపి భాస్కర్ పరిశీలి ంచారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం, ఎస్ డబ్ల్యూ కార్యాలయాల్లోని 176, 177, 178 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన పరిశీలించారు. ఎన్నికల్లో భాగంగా ప్రతి కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు నివేదించాలని ఆయన తెలిపారు.

# ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరం : డాక్టర్ ప్రియదర్శిని



పొన్నూరు మేజర్ న్యూస్ : ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయిస్తే అంగవైకల్యం దూరమవుతుందని డాక్టర్ ప్రియదర్శిని అన్నారు. పొన్నూరు భవిత కేంద్రంలో మంగళవారం ఆమె ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీనిర్వహించి తల్లిదండ్రులకుఅవగాహన కల్పించారు. కేంద్రంఉపాధ్యాయిని బి విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ చట్టం ద్వారా బీసీలకు రక్షణ : మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో యాదవ, నాయి బ్రాహ్మణ, కుమ్మరి కమ్యూనిటీలతో పాత గుంటూరు శ్రీ రామయ్య ఫంక్షన్ హాల్ లో మంగళవారం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు పెద్ద ఎత్తున బీసీలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంకి ముఖ్యఅతిధులుగా తాళ్ల వెంకటేష్ యాదవ్ ,గుంట్లపల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముకని తెలుగుదేశం పార్టీలో బీసీలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని వారికి అండగా వారి అభ్యున్నతికి ఆనాడు నందమూరి తారక రామారావు ఇప్పుడు అయన స్ఫూర్తితో చంద్ర బాబు నాయుడు నిలబడ్డారని రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీలపై మారణ హోమం సృష్టించాడని తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారనే కక్ష సాధింపు చర్యలతో టిడిపి బీసీ నాయకులను అరెస్టులతో వేధించి భయపెట్టాలని చూసాడని కొంతమంది బీసీ కార్యకర్తలను కిరాతకంగా చంపాడని గొంతెత్తి ప్రశ్నించే వారిని అనగదొక్కే ప్రయత్నం చేశాడని అయినా ఎక్కడ బీసీలు వెనకడుగు వేయకుండా తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారని బీసీల రక్షణ కోసం చంద్రబాబు నాయుడు గారు బీసీ చట్టాన్ని తేబోతున్నారని ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన కార్యక్రమాలలో గాని ఏ విషయంలోనైనా నా వెంటే ఉండి కీలక పాత్ర వహించారని మీ అందరికీ రాబోయే రోజులో తగిన గుర్తింపు లభించేలా చేస్తాని మీ సమస్యలను పార్టీకి తెలియజేస్తానని వాటి పరిష్కారంలో తిలక పాత్ర పోషిస్తానని రాబోయే ఎన్నికలలో పోటీ చేయబోతున్నాని మీరందరూ ఆశీర్వదించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు ఆడక శ్రీనివాస్రావు, ఉప్పుటూరి పేరయ్య, కందుకూరి వెంకట్, యల్లావుల అశోక్, యాడాల శ్రీనివాసరావు, తాడిబోయిన యిన బుజ్జి, కూరాకుల ప్రభాకర్, తుళ్లూరి కిరణ్,అడ్డంకి రవి,సూరే శ్రీనివాసరావు , వేములకొండ శ్రీను, మాదాసు మురళి,బట్టా రాజా,బేళ్ల వెంకటేశ్వర్లు, సిహెచ్ నరసింహారావు, కన్నెబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పరిశ వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పరిశ వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి .ఆయన నివాసంలో వెంకటేశ్వరరావు. పుట్టినరోజును పురస్కరిం చుకుని కేకును కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లోకం భాస్కరరావు, మధుబాబు ఏపీ బీసీ ఉద్యోగుల. సంక్షేమ సంఘం సభ్యులు స్నేహితులు తదితరులు పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు.

## పారదర్శక ఎన్నికల నిర్వహణకు సహకరించండి



పొన్నూరు మేజర్ న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించాలని పొన్నూరు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిహరిహరనాద్ అన్నారు. మంగళవారం పొన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడారు. 6%లా, 7లా% ఫిర్యాదులను సమగ్రంగా విచారించి చర్యలు చేపడతామన్నారు. మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్, తహసీల్దార్ సూర్య నారాయణ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటి నుంచి గుంటూరు పశ్చిమలో మై ఫస్ట్ ఓట్ టూ సిబిఎన్ కార్యక్రమం

గుంటూరు, మేజర్ న్యూస్ : పేరుతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నూతనంగా ఓట్లు పొందిన యువత విద్యార్థిని విద్యార్థులను తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షించే కార్యక్రమం ప్రారంభిస్తున్నామని గుంటూరు పశ్చిమ టిడిపి ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర నాని తెలియ జేసారు. మై ఫస్ట్ ఓట్ టు సిబిఎన్ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంలో ప్రతి నియోజకవర్గంలో ఎపి లీడర్స్ వారియర్స్ పేరుతో క్షేత్ర స్థాయిలో నూతనంగా ఓట్లు పొంది మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకోబోయె యువతీ యువకులను గుర్తించి ఈ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వ ఆవశ్యకత నారా చంద్రబాబు నాయుడు గారికి



ఎందుకు ఓటు వెయ్యాలో ప్రత్యక్షముగా కలిసి సవివరంగా తెలియజేసి చైతన్య పరిచే కార్యక్రమమే మై ఫస్ట్ ఓట్ టు సిబిఎన్ కార్యక్రమం అని అందులో భాగంగా గుంటూరు పశ్చిమలో 9 మందితో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి రానున్న కాలంలో విస్తృతంగా ఎపి వారియర్స్ సేవలు పార్టీ వినియోగించుకోబోతున్నదని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలిపారు. ఈ జాబితాలో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ,జ్యోతుల మురళి కృష్ణ,పోపూరి నరేంద్ర, ఉప్పల రామారావు,రాయపాటి అమృత రావు, కంచర్ల ధర్మ తేజ,జెట్టి జానకి రామయ్య, మహిళ నేతలు తులసి మౌలిక ,నేపక పద్మావతి ఉన్నారు.

## మేడికొండూరు తహసిల్దారుగా కోసూరి రాజ్యలక్ష్మి



మేడికొండూరు, మేజర్ న్యూస్: మేడికొండూరు మండల తహసి ల్దారుగా కోసూరి రాజ్యలక్ష్మి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఎన్నికల నియమావళిలో భాగంగా తహసిల్దార్ల బదిలీలలో నెల్లూరు నుండి మేడికొం డూరు వచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్య లక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చు అని మరీ ముఖ్యంగా ఓటర్ల నమోదు ప్రక్రియలో తప్పుల తడకగా ఓటర్ నమోదు అయితే ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.

# ఇది పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం



పెదకాకాని మేజర్ న్యూస్ : రాబోయే రోజుల్లో జరగబోయే ఎన్నికల యుద్ధం పేదలకు పెత్తందారులకు మధ్య జరుగుతుందని ఈ యుద్ధంలో పేదలదే విజయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రమైన పెదకాకానిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన సభలో కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు సగర్వంగా ఓటు అడిగే హక్కు ఒక్క వైసీపీ ప్రభుత్వానికే ఉందని అన్నారు ఒక్క కుటుంబానికి లక్ష రూపాయల నుండి 7 లక్షల వరకు ఆర్థిక వెసులుబాటు కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలను రైతులను మోసం చేస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా మహిళలకు రైతులకు న్యాయం చేకూర్చారన్నారు విద్య వైద్యం వ్యవసాయం ఆరోగ్యం వంటి అంశాలలో జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులతో నేడు రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు పాలన విధానాన్ని మార్చి దళారి వ్యవస్థను రూపుమాపి నేరుగా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరే విధంగా జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలను ప్రజలు ఆమోదిస్తున్నారని అన్నారు గతంలో సామాన్యులు ప్రభుత్వ సేవల కోసం మధ్యవర్తులను ఆశ్రయించి ఇబ్బందులు పడేవారని ప్రజల ఇబ్బందిని గమనించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడపకు ప్రభుత్వాన్ని పాలకులను చేరువ చేశారని అన్నారు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల ఏడు నియోజకవర్గాల్లో అత్యధిక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకున్న నియోజకవర్గంగా పొన్నూరు నిలవడం సంతోషంగా ఉందన్నారు ఇది అందరి సహకారంతో సాధ్యపడిన విజయమన్నారు వైయస్సార్సీపీ లోఉన్నట్లునమ్మించి వెన్నుపోటు పొడుస్తున్న కొంతమంది వెన్నుపోటుదారులను అక్కున చేర్చుకున్నంత మాత్రాన ప్రతిపక్షం సాధించేదేమీ లేదని ఆయన అన్నారు వైయస్సార్సీపి వెన్నుపోటు దారులను స్వార్థపరులను నమ్ముకోలేదని కేవలం ప్రజల నమ్మకాన్ని నమ్ముకుందని రాబోయే ఎన్నికల్లో ప్రజలే ప్రతిపక్షానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు 25 సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని పొన్నూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవతో ప్రజల అండదండలతో పరిష్కరించుకున్నామని అన్నారు చేబ్రోలు వంతెన నిర్మాణం పొన్నూరు రోడ్డు విస్తరణ ఆటోనగర్ ఏర్పాటు వంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు పెదకాకాని మండలంలో ప్రతి గ్రామంలో కోటి రూపాయలకు తగ్గకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోగలిగా మని తెలిపారు వెంకట కృష్ణాపురం ఉప్పలపాడు గ్రామ ప్రజల చిరకాల మంచినీటి సమస్యను పరిష్కరించుకోగలిగామని తాగునీటిని ఏర్పాటు చేసుకోగలిగామని అన్నారు ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని భవిష్యత్తులో అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వారి ఆమోదం కోసం వారి ముంగిటకే వేళనున్నట్లు తెలిపారు గత ఎన్నికల్లో ఎక్కడెక్కడ లోపాలు జరిగాయి వాటిని సరిచేసుకుంటూ పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయ పరుచుకుంటూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు అనంతరం పార్టీ ప్రచార రథాలను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రారంభించారు కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాగంటి మురళీకృష్ణ మండల పరిషత్ అధ్యక్షులు తులిమిల్లి శ్రీనివాసరావు జడ్పిటిసి గొల్ల జ్యోతి శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ హమ్మిశెట్టి శంకర్రావు కృష్ణ పశ్చిమ డెల్టా మాజీ చైర్మన్ ఉయ్యూరు సతీష్ రెడ్డి పొన్నూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బందెల ఉదయ శంకర్ కొంకి రామారావు ఎంపీటీసీ షేక్ గుల్జార్ కో ఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ సర్పంచ్ స్వరూప రాణి గుంటూరు జిల్లా ఒక బోర్డు డైరెక్టర్ నంబూరు సుభాని ఆలపాటి రాఘవ సుంకర కృష్ణారెడ్డి షేక్ బాషీద్ ( ఏటీఎం) అంజి బాబు సిరి బోయిన సుబ్బారావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నారై విద్యార్థుల ప్రతిభ

మంగళగిరి మేజర్ న్యూస్: ఎంబీబీఎస్ మొదటి సంవత్సర ఫలితాలలో మంగళగిరి ఎన్నారై మెడికల్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో దాదాపు 99.5% శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎన్నారై మెడికల్ కళాశాల మేనేజ్మెంట్ తెలిపింది. ఈ సందర్భంగా మంగళవారం అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు విద్యార్థులను, అధ్యాపకులను మరియు సిబ్బందిని అభినందించారు.

## చలో విజయవాడ విజయవంతం చేయండి



పెదకాకాని మేజర్ న్యూస్: ఆశ వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 8వ తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పెదకాకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కు ఆశా వర్కర్ల సమస్యలపై ఈనెల 8వ తేదీ తలపెట్టిన చలో విజయవాడ మెమోరాండం అందజేశారు.

## రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైఎస్ జగన్



పెదకాకాని మేజర్ న్యూస్: చిల్లర పథకాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి 99 శాతం హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పుకొంటున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై పగ ప్రతీకారాలతో 100 శాతం రద్దు చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు కార్పోరేషన్‌ల ద్వారా సబ్సిడీ రుణాలు నిలుపుదల, కార్పోరేట్ స్కూల్ లో ఉచిత విద్య రద్దు , నాలుగేళ్లుగా అంబేడ్కర్ విదేశీ విద్య అంబేడ్కర్ కులాంతర వివాహ నిధి పేదలకు పండుగలకు ఇచ్చే నిత్యావసర వస్తువులతో కూడిన రంజాన్ తోఫా సంక్రాంతి కానుక క్రిస్మస్ కానుక వంటి పథకాలే కాక పేద యువతి పెళ్లి కానుక పథకాన్ని కూడా అమలు చేయకుండా దుర్మార్గంగా పాలన సాగించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు రాబోయే ఎన్నికల్లో వైసిపికి నలుదిక్కులా ఓటమి ఖాయమని టిడిపి జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.

## రాష్ట్రం నుండి వైసీపీని తరిమేద్దాం - మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా 55 వ డివిజన్ బుచ్చయ్య గారి తోట ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతు తెలుగుదేశం జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను జరగబోయే అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తున్న గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రజలందరూ యువత విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఆంధ్రుల కలల రాజధాని అమరావతి కోసం అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రతి ఒక్క ఓటరు వైసీపీని రాష్ట్రం నుండి తరిమికొట్టడానికి సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం జనసేన పార్టీకి తమ ఓట్లను వేసి రాష్ట్ర భవిష్యత్తులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మేకపోతుల సోమశేఖర్, వేములకొండ శ్రీనివాస్, పాటిబండ్ల బలరాం, దాసరి మస్తాన్ రావు, మణి, బత్తిన శంకర్, గుడిపల్లి వాణి,కార్పొరేటర్లు భారతి సమత,మరియు ముకుందా రావు, మువ్వ శ్రీనివాస్ రావు, శేషయ్య గౌడ్, వంగర ఏడుకొండలు, గొడుగు శంకర్,యద్దాల రమేష్, రామకృష్ణ, తదితరులు పాలొగొన్నారు

# పెదవడ్లపూడిలో భువనేశ్వరికి ఘన స్వాగతం

మంగళగిరి, మేజర్ న్యూస్ : నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంగళగిరి నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటించారు. దీనిలో భాగంగా పెదవడ్లపూడి సెంటర్ లో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో భువనేశ్వరికి ఘన స్వాగతం ఫలికారు. ప్రజలు, పార్టీ శ్రేణులు అమెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్య,



జనసేన పార్టీ అధ్యక్షుడు నడపన దుర్గారావు, మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వర రావు, మొద్దుకూరి రమేష్,బొర్రా శ్రీకాంత్, కొడవలి ఆనంద్, జాలాది సందీప్, కటారి సాంబయ్య, బోయపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో పిఎమ్ జే జ్యువెల్స్ వివాహ ఆభరణాల 'సీతార కలెక్షన్' అవిష్కరణ








విజయవాడ, మేజర్ న్యూస్ : విజయవాడలోని వివంతా (ది గేట్ వే) హెూటల్ వేదికగా జరిగిన 3 రోజుల వివాహ ఆభరణాల ప్రదర్శనలో భాగంగా ఈరోజు 'దక్షిణ భారత్లోనే అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ పిఎమ్ జె జ్యూవెల్స్' ఆధ్వర్యంలో వారు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పిఎమ్ జె సిగ్నేచర్ కలెక్షన్ 'సితార'ను ముఖ్య అతిథి దేవినేని అనుపమ ప్రారంభించారు. ఈ ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకుని విజయవాడ గేట్ వే వివంతలో ఎమ్ జ్యువెల్స్ కూడా జూలై 13 నుంచి జూలై 15వ తేది వరకు అతిపెద్ద వివాహ ఆభరణాల ప్రదర్శన జరుగుతాయి. సోషల్ సెలబ్రెటీగా అందరిని ఆకర్షిస్తున్న తార.. సూపర్ స్టార్ మహేష్ బాబు కూతురు "సితార'ను పిఎమ్ జె జ్యువెల్స్ తమ బ్రాండ్ అంబాసిడర్గా ఇటీవలే ప్రకటించింది. న్యూయార్క్ లోని ప్రతిష్టాత్మక టైమ్స్ స్క్వేర్ వేదికగా వారం రోజుల క్రితం ప్రారంభించిన సితార కలెక్షన్ న్ను ప్రస్తుతం విజయవాడలోని ఆభరణాల ప్రియుల కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందులో భాగంగా నెక్లెస్లు, చెవిపోగులు, గాజులు, ఉంగరాలు, పొల్కాతో పాటు నాణ్యమైన డైమండ్స్ తో అలంకరించిన ఆభరణాలు, విలువైన లోహాలతో రూపొందించబడిన అరుదైన ఆభరణాలు సిద్ధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి దేవినేని అనుపమ సితార కలెక్షన్, వివాహ ప్రదర్శన పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ., విజయవాడలో నిర్వహిస్తున్న ఈ గ్రాండ్ వెడ్డింగ్ ఎగ్జిబిషన్లో సిఎమ్ఐ జ్యువెల్స్ వారి సితార కలెక్షన్ ఆవిష్కరణలో తాను కూడా భాగమవ్వడం గౌరవంగాను, సంతోషంగాను ఉందన్నారు. ప్రతి వివాహ్ ఇందుకు మధురమైన పెళ్లి రోజున అందం, నైపుణ్యం కలగలిసిన ఈ ఆభరణాలు వారికి ఆనందంతో పాటు మధుర స్మృతులను అందిస్తాయని ప్రగాఢంగా నమ్ముతున్నానని పేర్కొన్నారు. పిఎమ్ జె వారి ఈ అద్భుత ప్రయత్నం అభినందనీయం, ఈ ప్రయాణంలో వారు మంచి విజయాన్ని చేరుకోవాలన్నారు.

# దిగజారుడు రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యేలు పేర్ని , మంత్రి అంబటి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎంపి బాలశౌరి జనసేన పార్టీ లో చేరినప్పుడు సి.ఎం. జగన్ అబద్ధాలు చెబుతాడు అని అయన ఒక్కడే మొదటిసారి అనలేదు. చాలా మంది వైకాపా నాయకులే అంటున్నాడని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మంగళవారం అన్నారు ,. జగన్ సొంత చెల్లెలు షర్మిలమ్మ కుడా మా అన్న అబద్ధాలు చెబుతాడు అని ప్రెస్ స్టేట్ మెంట్ ఇచ్చిన సంగతి మర్చిపోయారా ? పోయిన ఎన్నికల సమయంలో అమరావతి రాజధాని ఇక్కడే ఉంటుందని, జగన్ చెప్పడమే కాకుండా, అప్పుడు పోటి చేసిన ప్రతి నాయకుడి చేత కుడా చెప్పించిన మాట వాస్తవం కాదా..? ఇంతకన్నా అబద్దాలు చెబుతాడు అన్నదానికి వేరే ఉదాహరణ కావాలా ? తర్వాత , అమరావతి వద్దు , మూడు రాజధానులే ముద్దు అని రాష్ట్ర ప్రజలను మోసం చేయడం నిజం కాదా ? సమాధానం చెప్పండి. ఉన్న విషయం చెబితే మీకెందుకు అంతఉలికిపాటో మాకైతే అర్ధం కావడం లేదు. మా ఎంపి గారు 2004 నుండి 2009 వరకు, అలాగే 2019 నుండి 2024 వరకు ఎం జరిగిందో అన్నీ తనకు తెలుసనని చెప్పారు. ఎమన్నా అవినీతి జరిగింది అని చెప్పారా అందులో తప్పేముంది ? ఆరెండు కాలాలలో ఆయన గౌరవ ప్రదమైన పార్లమెంట్ సభ్యునిగా ఉన్నారు. 2004 నుండి 2009 వరకు తెనాలి ఎంపి గా ఉన్నారు. అప్పటి తెనాలి పార్లమెంట్ నియోజక వర్గం గుంటూరు , కృష్ణా రెండు జిల్లాల లో ఉంది. ఈయన రెండు జిల్లాలకు 2004 లోనే ప్రాతినిధ్యం వహించారు. కాబట్టి రెండు జిల్లాలలో ఎక్కడైనా పోటి చేయొచ్చు. ఒక ఎంపి గా ప్రభుత్వంలో ఏం జరుగుతుందో తనకు తెలుసునని చెప్పడంలో తప్పేముంది ? అ టర్మ్ లలో



ప్రభుత్వం లో జరిగిన మంచి , చెడు రెండూ ఆయనకు తెలుసు. మీరిద్దరూ ( రాంబాబు / పెర్ని నాని ) ఎందుకు భుజాలు తడుము కుంటున్నారు ...? ఎంపి పారిపోయారు అని అంటున్నావు ... ఎంపి ఎక్కడికి ఎప్పుడూ పారిపోలేదు. 2004 లోనే తెనాలి ఎంపి గా గుంటూరు , కృష్ణా జిల్లాలకు ప్రాతినిధ్యం వహించిన వ్యక్తీ అయన. అప్పట్లో తెనాలి పార్లమెంట్ స్థానం రద్దు అయింది కాబట్టి పార్టీ అధిష్టానం, పార్టీ అధ్యక్షుడు నిర్ణయం మేరకు ఒక క్రమ శిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా, వారు నరసరావుపేట లో పోటి చేయమంటే అక్కడ, తర్వాత గుంటూరు పోటి చేయమంటే అక్కడ పోటి చేసిన వ్యక్తీ మా ఎంపి గారు... మన రాష్ట్రంలో ఇలాంటి రికార్డు కేవలం పి.వి. నరసింహ రావు గారు మరియు నేదురుమల్లి జనార్ధన రెడ్డి మాత్రమే ఉందన్న విషయం నీకు తెలుసా ? అంతేకాని, మీలాగా చెల్లని వెయ్యి రూపాయల నోటు కాదు మా ఎంపి గారు. పెర్ని నాని నువ్వు బందర్ లో తప్ప ఎక్కడా పోటి చేయలేవు. ఒకవేళ చేసినా కనీసం వార్డు మెంబర్ గా కుడా గెలవలేవు. ఇప్పుడు కుడా బందర్ లో ఎం ఎల్ ఏ గా గెలవనేననే కదా జగన్ గార్ని బ్రతిమిలాడి నీ కొడుక్కి సీట్ ఇప్పించు కున్నావు ? ఓడిపోయినా నీ కొడుక్కి సానుభూతి ఉంటుందన్న దిక్కుమాలిన ఆలోచన నీది. నీ లాగా సీటు గురించి బ్రతిమిలాడుకునే మనస్తత్వం మా బాలశౌరి గారిది కాదు . అయన మొదటి నుండి హుందాగానే రాజకీయాలు చేశారు. మీలాగా చెల్లని కాసు కాదు మా ఎంపి గారు. చెల్లె కాసు కాబట్టీ ఎక్కడైనా పోటి చేయగలిగారు. అలాగే అంబటి సంబరాల రాంబాబు రేపల్లె నుండి సత్తెనపల్లి కి పారిపోయి వచ్చాడా ? ఇప్పుడు మీరు మారుస్తున్న సమన్వయ కర్తలు అందరూ పారిపోయిన వాళ్ళేనా ? ఢిల్లీ లో జుగుప్సాకరంగా మాట్లాడారు అని ఏవో కారుకూతలు కుశారు. అసలు జుగుప్సాకరం అనే పాదాలకు మీరిద్దరూ ( రాంబాబు , పెర్ని నని ) పేటెంట్ కలిగి ఉన్న వ్యక్తులు. రెండో దఫా మంత్రులను మార్చి, మరొకరికి అవకాశం ఇచ్చినప్పుడు, పెర్ని నాని ఈ జగన్ కోసం పవన్ కళ్యాణ్ ని, చంద్ర బాబు ని తిట్టాను... నా కులంలో అందరికి చెడ్డ వాడిని అయ్యాను. అయినా నాకు మంత్రి పదవి రెండో సారి ఇవ్వకుండా అన్యాయం చేసాడు అని జగన్ ని బూతులు తిడుతూ చేతిలోని సెల్ ఫోన్ ను విసిరి కొట్టి పగల కొట్టుకున్నది వాస్తవం కాదా ? మీరిద్దరూ ప్రెస్ వాళ్లతో కూర్చొని, జగన్ ఈ విధంగా మద్యం మరియు ఇసుక దోపిడీ చేస్తుంటే, ఎన్నికలలో ఏ ముఖం పెట్టుకొని వోట్లు అడగాలని , ప్రజలు అడిగితె ఎం సమాధానం చెప్పాలని వాళ్లతో ప్రైవేటు గా అన్నది నిజం కాదా ? మీ ఇద్దరికీ రాజకీయాలే వ్రత్తి. దాన్నో సంపాదనా వృత్తిగా మార్చిందే మీరు. రాజకీయం చేసి అడుక్కోవడం, దోచుకోవడం మీ నైజం. కానీ మా ఎంపి గారు వ్యాపారం చేసి సంపాదించిన సొమ్మును రాజకీయాలలో ఖర్చు పెట్టె వ్యక్తీ.

# బుసక తవ్వకాలపై ప్రతిష్టంభన

**మానవతా ధృక్పదంతో అనుమతించాలని సూచన**

**రైతులందరితో మాట్లాడి చెబుతామన్న పెద్దలు**



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం నడకుదురు రేవులో బుసక తవ్వకాల విషయమై చెలరేగిన వివాదం ఇంకా ఓ కొలిక్కిరాలేదు. బుసక తవ్వకాలు జరపటమా, నిలిపివేయటమా అన్న విషయమై ప్రతిష్టంభన నెలకొంది. పాగోలు లే అవుట్కు మెరక పేరుతో ప్రారంభమైన తవ్వకాలు వక్రబాట పట్టాయనీ, లేఅవుట్ కంటే ఎక్కువగా బయటకు విక్రయిస్తున్నారనే కారణంతో రైతులు తవ్వకాలను అడ్డుకోవటం, పాగోలు లబ్దిదారులు తవ్వకాలకు మద్దతుగా సోమవారం రేవులోకి వెళ్లటం, ఇరుపక్షాల నడుమా వాగ్వాదం చోటుచేసుకుని ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిన విషయం తెలిసిందే. తాజాగా మంగళవారం చల్లపల్లి తహసీల్దార్ బి.సుమతి కార్యాలయంలో ఇరుపక్షాలతో సమావేశమయ్యారు. రైతుల నుంచీ అభ్యంతరాలను, లేఅవుట్ లబ్ధిదారులు, సర్పంచ్లు, వైసీపీ నేతల విజ్ఞప్తులు వేర్వేరుగా తెలుసుకున్నారు. సీఆర్ డ్ పరిధిలో అందులోనూ అనుమతులు లేకుండా ప్రొక్లెయిన్ తో ఇష్టానురీతిన తవ్వకాలు ఎలా చేపడతారని రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బుసక తవ్వకాలకు రైతులు అంగీకరించబోరనీ, పంటచేలకు దగ్గరగా చేపట్టిన తవ్వకాలతో వ్యవసాయం ఇబ్బందికరంగా మారుతుందనీ, ఉప్పునీటి చొరబాటు అధికమవుతుందని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే మెరక పనులు చేయటం జరిగేపని కాదనీ, లే అవుట్ మెరకకు అవకాశం ఇవ్వాలని మహిళలు కోరారు. కొద్దిసేపటి తర్వాత చల్లపల్లి సీఐ సిహెచ్. నాగప్రసాద్ సైతం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. తహసీల్దార్ సుమతితో కలిసి ఇరుపక్షాల పెద్దలతోనూ చర్చించారు. బుసక తవ్వకాల నేపథ్యంలో ఇరుపక్షాలూ శాంతిభద్రతల సమస్య తీసుకురావద్దని కోరారు. మెరక పనులు చేయాల్సిన కాంట్రాక్టర్ తమవల్ల కాదని చేతులెత్తేసినట్లు చెబుతున్నారనీ, పేదల విజ్ఞప్తిని మానవతాదృష్టితో చూడాలని సూచించారు. రైతుల అభ్యంతరాలు అలకించిన సీఐ, తహసీల్దార్లు లే అవుట్ మొత్తానికి ఒకే చోట నుంచీ కాకుండా కొంత వరకు నడకుదురు నుంచీ తరలించేందుకు అభ్యంతరం పెట్టవద్దని కోరారు. రైతులతో మాట్లాడి తమ అభిప్రాయం చెబుతామని పెద్దలు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు గొరిపర్తి సురేష్, తోట వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దేవభక్తుని గోపాలకృష్ణ, వడ్లమూడి గోపీచంద్, కైతేపల్లి శ్రీనివాసరావు, రాజులపాటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వక్కలగడ్డకు పూర్వ వైభవం

**ఆకట్టుకున్న రైతే రాజు నాటక ప్రదర్శన**




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రజానాట్యమండలి కళలకు చిరునామాగా నిలిచిన వక్కలగడ్డ గ్రామం మళ్ళీ పూర్వవైభవం సంతరించుకుందని ప్రజానాట్య మండలి హైదరాబాద్ నాయకులు హనుమానుల జగన్ మోహనరావు అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు, సీపీఐ నేత అడ్డాడ దుర్గానాగేశ్వరరావు, రావి బాబూరావులతోపాటు గ్రామానికి చెందిన పలువురు కళాకారుల సంస్కరణ కార్యక్రమాలు వక్కలగడ్డలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ప్రగతి నగర్కు చెందిన జగన్మోహనరావు సారధ్యంలో "రైతే రాజు" నాటికను ప్రదర్శించారు. సాంఘిక నాటకాలు కనుమరుగవుతున్న తరుణంలో రైతే రాజు నాటక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.

నాటకాన్ని తిలకించేందుకు ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దాసరి గోవిందరావు నటించిన అల్లూరి సీతారామరాజు ఏక పాత్రాభినయం ఆహుతులను ఆకట్టుకుంది. రంగస్థల నటుడు బోలెం రామారావు కమ్యూనిస్టు పార్టీ పాటలకు చేసిన నృత్య ప్రదర్శన ఆలరించింది. ఈ సందర్భంగా హనుమానుల జగన్మోహనరావు మాట్లాడు తూ, నాటకరంగం అంతరించిపోతున్న నేటి రోజుల్లో వక్కలగడ్డలో రైతే రాజు నాటక ప్రదర్శనతో గ్రామానికి పూర్వవైభవం వచ్చిందన్నారు. గతంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో అనేక నాటక ప్రదర్శనలు నిర్వహించేవారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా జగన్మోహనరావును, కళాకారులను ఘనంగా సత్కరించారు.



## నూతన జిల్లా కార్యవర్గం నియామక పత్రాలు అందజేసిన సంజీవరెడ్డి

**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ప్రతి ఆంధ్రుడి గుండెచప్పుడు అని దానికి కేంద్రంలోని బిజెపి గత టిడిపి ప్రభుత్వం ఇప్పటి వైకాపా ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేశాయని మండిపడ్డారు పోలవరం నిర్మాణం ఒక చారిత్రాత్మక అవసరమని అన్నారు విభజన హామీలు కేంద్ర రాష్ట్ర పాలకులు తుంగల్లో తొక్కారని మండిపడ్డారు. ఈ సందర్భంగా వింత సంజీవరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఏర్పడబోయే రాహుల్ గాంధీ సారథ్యంలోని ఇండియా కూటమి ప్రభుత్వం తొలి సంతకం ప్రత్యేక హోదా మీద చేస్తారన్నారు. అలాగే పోలవరం నిర్మాణం అమరావతి రాజధాని కడప ఉక్కు విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాడుకోవడం రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు బుందేల్ఖండ్ తరహా ప్యాకేజీ ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తేనే జరుగుతాయన్నారు. ఈనెల రెండవ తేదీన ఢిల్లీలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి నిరసన దీక్ష కూడా చేశారని గుర్తు చేశారు. ఈ దేశంలో రాష్ట్రంలో కేవలం ఆంధ్రప్రదేశ్ కు న్యాయం చేయగలిగే సత్తా దమ్ము ధైర్యం ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యవర్గం, మండల అధ్యక్షులు 95 మందితో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యాలయ పరిపాలన మీడియా, మచిలీపట్నం నగర ఇన్చార్జిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ మతీన్ను నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి తో పాటు అబ్దుల్ మతీన్, అవనిగడ్డ అందే శ్రీరామమూర్తి, పెడన లింగాల సుధాకర్ రావు, గుడివాడ శిష్టా దత్తుడు కోక ఫణి భూషణ్ గణేష్ బాబు, ఏరువా ప్రసాద్ రెడ్డి, వెలిసిన సుబ్రహ్మణ్యం, కిలారు వెంకటరత్నం, నల్ల బోలు కుమారి రజియా సుల్తానా, చంద్రశేఖర్ చిలుకోటి ప్రసాద్, పొట్లూరి అమ్మాజీ, అఖ్తర్, గౌస్ మహయుద్దీన్, ఆరిఫ్ నూరుద్దీన్, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ సర్వసభ్య సమావేశం



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** సింగ్ నగర్ సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సెంట్రల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నిమ్నవర్గాల అభ్యున్నతికి జీవితకాలం కృషి చేసిన మహనీయుడు డా' బిఆర్ అంబేద్కర్ అని,సంవత్సరాలపాటు రాత్రింబవళ్లు శ్రమించి అనేక దేశాల సామాజిక, ఆర్థిక, జీవన విధానాలు అధ్యయనం చేసి, భారత రాజ్యాంగాన్ని రూపొందించి, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేశారని అన్నారు. అటువంటి రాజ్యాంగాన్ని జగన్ ప్రభుత్వం పక్కనపెట్టి, దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని నష్టాన్ని అయిదేళ్లలో జగన్రెడ్డి దళితులకు చేశారని,దళితవాడలో అన్నివిధాలా వివక్షకు గురిచేశారని, అయిదేళ్లలో దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా, ఉన్న పథకాలను నిర్వీర్యం చేయడంతోపాటు, 300 మందికి పైగా దళితులను హతమార్చి, ప్రశ్నించిన వారిపై వేలాది కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేసారని తెలిపారు.ఈరోజు దళితులను మోసం చేసిన జగన్ రెడ్డి విజయవాడలో అంబేద్కర్ విగ్రహం పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తున్నాడని,బాబాసాహెబ్ డా' బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా దశాబ్దాల కాలం నుంచి ఎస్సీ ల కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్వయం ఉపాధి, ఎస్సీ కార్పొరేషన్ కింద రుణాలు, అంబేద్కర్ విదేశీ విద్య వంటి 28కి పైగా పథకాలను రద్దు చేసి,అభివృద్ధికి, సంక్షేమానికి తూట్లు పొడిచాడనిఈ జగన్మోహన్ రెడ్డి అనిపేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టి లకు 200 యూనిట్లు విద్యుత్ ను ఉచితంగా అందజేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్ రెడ్డి, అధికారంలోకి రాగానే సర్వే చేయించి,లబ్దిదారుల సంఖ్య సగానికి కోత కోయడంతోపాటు, దళిత వాడల్లో ఉంటేనే ఉచిత విద్యుత్ అమలవుతోందంటూ ప్రభుత్వం అవమానించిందని, దళితులకు అండగా ఉంటానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్రెడ్డి,అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దమనకాండ చేసిన నేరస్తులకు చుట్టంగా మారి, వారికి అండగా నిలబడ్డాడని అన్నారు.దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి, డోర్ డెలివరీ చేసి నేనే హత్య చేశానని ఒప్పుకున్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును జగన్ పక్కన కూర్చోబెట్టుకుని,సన్మానాలు చేయించడం నిజం కాదా అని,మాస్క్ అడిగినందుకు విశాఖలో డా' సుధాకర్ను, అక్రమాలను ప్రశ్నించినందుకు చిత్తూరులో డా'అనితారాణిని, వేధింపులపై ప్రశ్నించినందుకు చీరాలలో కిరణ్ను,మద్యం రేట్లపై మంత్రి పెద్దిరెడ్డిని ప్రశ్నించిన ఓంప్రతాప్ను, కావలి ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చినందుకు కరుణాకర్ను,ఇలా వందలాదిమంది ప్రాణాలను జగన్ రెడ్డి పైసచికత్వంతో బలిగొన్నది నిజం కాదా అనిప్రశ్నించారు.ఇలా రాష్ట్రంలో ఒకటి రెండు కాదు, అనేక చోట్ల ఎస్సీ లపైన దాడులు,హత్యాచారాలు ఈ వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే జరుగుతున్నాయని,కచ్చితంగా వీటికి జగన్మోహన్ రెడ్డి అసమర్ధ పాలన తప్పిదమేనని,తప్పు చేసిన వారు ఎంతటివారు అయిన శిక్ష అనుభవించక తప్పదని,ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు, విద్య, ఉపాధి పెంచేందుకు ఏర్పాటు చేసిన సబ్ప్లాన్ను నిర్వీర్యం చేశారని, టీడీపీ హయాంలో అయిదేళ్లలో రూ.7.08 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేస్తే,అందులో రూ.37,173 కోట్లు ఖర్చు చేస్తే,వైసీపీ ఈ అయిదేళ్లలో రూ.9.40 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేస్తే,అందులో సబ్ప్లాన్ కోసం ఖర్చు చేసింది కేవలం రూ.30,028 కోట్లు మాత్రమేనని,జగన్ ప్రభుత్వం సబ్ప్లాన్ నిధులను దారిమళ్ళించి,పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడిందని తెలిపారు.దళితుల్లో జగన్రెడ్డిపై పెరుగుతున్న వ్యతిరేకతను దారిమళ్ళించడానికి దళితుల హక్కుల కోసం, చట్టాల కోసం, నిధుల కోసం కలిసికట్టుగా పోరాడి, రానున్న ఎన్నికల్లో జగన్రెడ్డి కి బుద్ధి చెప్పాలని బోండా ఉమ గ పిలుపునిచారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సుంగ సంజయ్ వర్మ,సెంట్రల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నందేటి ప్రేమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వింజమూరు సతీష్, బుదాల సురేష్, గడ్డంరాజు,భవాని,బుదాల సుగుణమ్మ, చల్లగాలి డేవిడ్,నగేష్, మచ్చ ఇమ్మనుయెల్, మూత్రపు బెనర్జీ, విజయ్ బాబు, చొప్పర వరలక్ష్మి,నిర్మల, నాగమణి, చీర దుర్గారావు, బుధాల అబ్రహం, కార్యం శెట్టి లుర్దు రాజు, కొండలరావు, చల్లగాలి అనిల్, గుడ్డేటిమురళి, సల్మాన్,దుర్గం అనిల్, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# కులాల మధ్య చిచ్చులు, పార్టీల మధ్య పొత్తులు



గడపగడపకి ఎం.ఎల్.ఎ సింహాద్రి (ఫైల్ ఫోటో)



ప్రజలతో మమేకమైన మండలి (ఫైల్ ఫోటో)



ప్రజలతో గుడివాక (ఫైల్ ఫోటో)

- ఎప్పటికి మారని చినిగిన బ్రతుకులు
- సార్వత్రిక ఎన్నికలకు సై అంటున్న ప్రధాన పార్టీలు
- గ్రామాల్లో బొంగరాలుగా తిరుగుతున్న నాయకులు
- ఓట్లు నోటుకు అమ్ముకుంటున్నారా.... ?

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఢిల్లీ నుండి గల్లీ దాకా రాజకీయ హంగామా ప్రారంభం కావడంతో గ్రామాల్లో వేడి పుట్టుకొస్తుంది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ నాయకులు గ్రామాల్లో బొంగరాలంలా తిరుగుతూ గెలిచాకా ఒక్క సారి కూడా గ్రామాలకు మోహం చూపించని నేతలు ఇప్పుడు మాత్రం వీధి వీధులలో కనిపిస్తున్నారు. ఇప్పటి నుంచే ఓటర్లు ప్రలోభాలు మొదలయ్యాయి. ఎలక్షన్ ముందు నుంచి ఫలితాలు వచ్చే వరకు గ్రామాల్లో అది చేస్తాం....ఇది చేస్తాం, పసుపు, కుంకుమ, కరెన్సీ నోట్లు, తాగిన వారికి తాగినంత, బిర్యాని ప్యాకెట్లు ఎన్నికల రోజున మనిషికి వెయ్యి రూపాయలు ఎన్నికల్లో హడావిడి ఇది. దేశ వ్యాప్తంగా ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ఒకొక్క వ్యూహం అనుసరిస్తున్నాయి. కేంద్రంలో పాగా వేసేందుకు బిజెపి 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం అని చెబుతుంటే రాహుల్‌ని ప్రధాని చేయాలని కాంగ్రెస్ పిలుపునిస్తుంది. ఇక రాష్ట్రంలో అధికార పార్టీ వైయస్ఆర్, ప్రతిపక్ష పార్టీలైన జనసేన, టిడిపిలు జాతీయ పార్టీలు అయిన కాంగ్రెస్, బిజెపిలు ఎవరి ఎత్తులు వారు వేస్తూ ప్రత్యర్థులను మట్టుపెట్టేందుకు ఉహాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు పొత్తు కుదరటంతో అధికార పార్టీ వైసిపిపై మాటల తూటాల్లా పెలుస్తూ మాటల యుద్ధం చేస్తూ ప్రజల్లోనికి ఎవరికి వారే సంక్షేమం, అభివృద్ధి మాతోనే సాధ్యం అంటూ హామీలు కురిపిస్తూ ఓటర్లను ఆకట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. కేంద్రంలో బిజెపి రానున్న ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు నెగ్గి కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోనికి వస్తామని చెబుతుంది. 2047 నాటికి దేశంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామంటుంది. మోదీ న్యాయకత్వంలో భారత్ విశ్వగురు అవతరించే తరుణం ఇదేనని కమల్‌నాథ్ అంటున్నారు. రాహుల్‌ని ప్రధానిగా దేశ వ్యాప్తంగా ప్రజాప్రభుత్వం రావాలని కోరుకుంటూ ఇండియా కూటమిని గెలిపించుకోవడమే లక్ష్యంగా తీసుకువెళ్తున్న కాంగ్రెస్ వాదులు, బిజెపి పార్టీలను ఏకిపారేస్తున్నారు. ఇక పోతే రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి 175 కి 175 లక్ష్యంగా ప్రజల్లోనికి వెళుతుండగా గతంలోనే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వబోమని పెద్ద ప్రకటన చేశాడు. ఆ ప్రకటన ప్రకారమే తెలుగుదేశం పార్టీతో మద్దతు పలికి పొత్తులో భాగంగా పోటీ చేసేందుకు సిద్ధం అయ్యారు. రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాలు ఎవరికి వారే పాగా వేసేందుకు సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే మేమే అధికారంలోనికి రావాలని, రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం జరగాలన్నా మేమే అధికారంలోనికి రావాలని, ఎవరికి వారే పోటీలు పడుతున్నారు. సంక్షేమ పథకాలు నేడు వంటింట్లో కూడా వెళ్ళేందుకు ప్రణాళికలను ఎవరికి వారే సిద్ధం చేస్తున్నారు. ఈ సంక్షేమ పథకాల వలనే రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారుతుంది. అయినప్పటికీ సంక్షేమ పథకాల మానిఫెస్టోని మాత్రం ఎవరికి వారే పోటాపోటీగా తయారు చేస్తున్నారు. ఎన్నికలు ముంచుకొస్తున్నా నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన కూటమిలో అవనిగడ్డ ఏ పార్టీ అభ్యర్థి పోటీ చేసేది నేటి వరకు వెయ్యి డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోయింది. అధికార పార్టీ ఒక అడుగు ముందుకు వేసి అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌రావును అధికారంగా ప్రకటించారు.. గత కొంత కాలంగా అవనిగడ్డ జనసేన అడ్డా అంటూ జనసైనికులు పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఆ దిశగానే జనసేనలో సీటును ఆశిస్తూ నాయకులు చేరేందుకు క్యూ కట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాత్రం అవనిగడ్డ సీటు తెలుగుదేశానికే ఇస్తారని 1989 రంగా హత్య అనంతరం అవనిగడ్డలో తెలుగుదేశం జెండా ఎగిరిందని గుర్తు చేస్తూ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌నే తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సూచించడం జరుగుతుందని ఆ పార్టీ నేతలు నొక్కి చెబుతున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొంటున్నదో అభ్యర్థులు ఎవరెవరో కూడా మరో 60 రోజులలో జరిగే ఎన్నికలకు ఎవరు సిద్ధంగా ఉన్నారో కూడా తెలియని గందరగోళ పరిస్థితిలో అవనిగడ్డ ప్రజానికం ఉంది.




## బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం, లౌకికవాదం కనుమరుగు

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం, లౌకికవాదం కనుమరుగవుతాయని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆందోళన వెలిబుచ్చారు. సీపీఐ, ప్రజానాట్యమండలి నేతలు కామ్రేడ్ రావి బాబూరావు, అడ్డాడ దుర్గానాగేశ్వరరావుల సంస్మరణ సభ వక్కలగడ్డలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముప్పాళ్ల మాట్లాడుతూ, భారతదేశాన్ని బీజేపీ నుంచీ విముక్తి కల్పించాల్సిన బాధ్యత లౌకికపార్టీలకు, మేధావులు, గ్రామీణ ప్రజానీకంపై ఉందన్నారు. దేశంలో కలుషిత రాజకీయాలు విలయతాండవం చేస్తున్నాయనీ, అధికారమే పరమావధిగా రాజకీయ నేతలు పని చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి విభజన హామీలు సాధించటంలో ముఖ్యమంత్రి జగన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. 25 ఎంపీ స్థానాలు ఇస్తే కేంద్రం మెడలు వంచుతానన్న ముఖ్యమంత్రి హోదా సాధించకపోగా బీజేపీ ముందు మెడలు వంచుతున్నారని ఎద్దేవా చేశారు. కమ్యూనిస్టు పార్టీలు ఎల్లప్పుడూ ప్రజలతో అంకితమై ఉంటాయనీ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు చేసిన అనేక ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తుచేశారు. రావి బాబూరావు, అడ్డాడ దుర్గానాగేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకుల సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి.ప్రసాద్ మాట్లాడుతూ దేశానికీ, రాష్ట్రానికి కమ్యూనిస్టు ఉద్యమాల ఆవశ్యకత ఉందన్నారు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేసిన ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. కమ్యూనిస్టులు బలహీనపడితే దేశానికే ప్రమాదమని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. పేద ప్రజల గొంతుక వినిపించేది కమ్యూనిస్టు పార్టీ నాయకులే అనీ, అలాంటి నాయకులను చట్టసభలకు పంపాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షతన జరిగిన సభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర నేత ఆర్. పిచ్చియ్య, సీపీఐ నేతలు నార్ల వెంకటేశ్వరరావు, టి.తాతయ్య, పాలడుగు రత్నబాబు, చంద్రానాయక్, హనుమానుల జగన్మోహనరావు, నజీర్ శర్మ, మల్లు పెద్ది రత్నకుమారి, టీడీపీ నేత యార్లగడ్డ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నేత మీర్ రిజ్వాన్ ప్రసంగించారు.

## లింగవరంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ మండలం లింగవరంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. పార్టీ రూపొందించిన మినీ మేనిఫెస్టోని వివరిస్తూ వచ్చేఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, మాజీ సర్పంచ్ మలిరెడ్డి నర్సారెడ్డి, పార్టీ నాయకులు వసంతవాడ దుర్గారావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్య సాయి, లింగవరం టిడిపి నాయకులు గాదిరెడ్డి చిరంజీవి రెడ్డి, మండపాటి గోపాలస్వామి, బర్మా తారకం, కాటూరి ఏసుబాబు, మార్కు రాజు, గంధం రంగబాబు, యూత్ నాయకులు బొగ్గవరపు రవి, వల్లూరి నాగరాజు, జనసేన జిల్లా నాయకులు పాలంకి సారధి, జిల్లా కార్యదర్శులు పేర్ని జగన్, గంగాధర రావు, గ్రామ నాయకులు బర్మా శివ, రాము, సత్యనారాయణ, అనిల్, సత్యం, త్రినాథ్, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన పార్టీల ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, అనుబంధ విభాగాల నేతలు, జనసేన పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదం

# మూడు కుటుంబాల్లో విషాదం

### యువకుల్ని తీసుకు రాలేకపోయినా బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: ఎమ్మెల్యే కొడాలి నాని

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ బస్టాండ్ సెంటర్లో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి పట్ల ఎమ్మెల్యే కొడాలి నాని ప్రగాఢ సంతాపం తెలియజేశారు. బాధిత కుటుంబ సభ్యులను గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో సోమవారం రాత్రి ఎమ్మెల్యే కొడాలి నాని పరామర్శించారు. రోడ్డు ప్రమాద ఘటనను పోలీసులు ఎమ్మెల్యే కొడాలి నాని వివరించారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం చెప్పిన ఎమ్మెల్యే నాని, ఒక్కో కుటుంబానికి 50 వేల చొప్పున, లక్షన్నర రూపాయలను తక్షణ సహాయంగా అందజేశారు. సీఎంఓ అధికారులతో ఫోన్లో మాట్లాడి, సీఎం రిలీఫ్ ఫండ్ నుండి సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదం మూడు కుటుంబాల్లో చీకటి నింపిందని, కోల్పోయిన వారిని తిరిగి తీసుకు రాలేకపోయినా బాధిత కుటుంబానికి తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని భరోసా ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, నందివాడ ఎంపీపీ పేయ్యల ఆదాం, గుడివాడ వైసిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అలీ బేగ్, జోగా కిషోర్, ఆర్కె తదితర వైసిపి నాయకులు ఎమ్మెల్యే కొడాలి నానితో పాటు బాధిత కుటుంబాలను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# మోగా డీఎస్సీ వెంటనే ప్రకటించాలి







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మోగా డిఎస్సీ ప్రకటించాలని డిఎస్సీ అభ్యర్థులు డిమాండ్ చేస్తూ తెలుగు యువత ఆధ్వర్యంలో అవనిగడ్డలో డిఎస్సీ అభ్యర్థులు నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్షా శిబిరాన్ని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించగా,టిడిపి జనసేన నాయకులు వీరికి మద్దతు పలికి వైసిపి ప్రభుత్వం డిఎస్సీ అభ్యర్థులను మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఇస్తామని జగన్ మోసం చేశాడని, జగన్ మాటలను నమ్మి ఆయనను గెలిపించి 5 ఏళ్ళగా ఎదురు చూస్తున్నా మోగా డిఎస్సీ రాలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మోగా డిఎస్సీ ప్రకటించాలన్నారు. మంగళవారం డిఎస్సీ అభ్యర్థులు గాంధీక్షేత్రంలో ఒక రోజు నిరసన చేపట్టగా మండలి ప్రారంభించి మాట్లాడారు. కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి అధ్యక్షతన నిరసన దీక్ష చేపట్టారు. డిఎస్సీ అభ్యర్థులు తమ ఆవేదనను తెలుగుదేశం, జనసేన నేతలకు తెలియచేశారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షల సంఖ్యలో నిరుద్యోగులు డిఎస్సీ నోటిఫికేషన్ కోసం 5 ఏళ్ళ గా ఎదురుచూపులు చూస్తున్నారని జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో తాను అధికారంలోనికి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, మోగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారం చేపట్టి 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఒక్కసారి కూడా ఉపాధ్యాయ నియామక ఉత్తర్వులు ఇచ్చినది లేదని, మోగా డిఎస్సీ ప్రకటిస్తానని అబద్ధపు హామీలు ఇచ్చి చేపట్టకుండా ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను కూడా తగ్గించేసిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధి పేరుతో డబ్బులు దోచుకుని అభివృద్ధి చేసిన పాఠశాలలను 117 జీవోను తీసుకువచ్చి మూయించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. మోగా డిఎస్సీ అంటే ఏంటో తెలియని వారు మంత్రులుగా, ప్రభుత్వ సలహాదారులుగా ఉన్నారని మండలి విమర్శించారు. చంద్రబాబునాయుడు హాయాంలో రెండు పర్యాయాలు డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని, 18 వేల పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేస్తే ఆ నాడు జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడిని విమర్శించాడని, ఆయన అధికారంలోనికి వస్తే 25 వేల పోస్టులతో మోగా డిఎస్సీ ప్రకటి స్తానని చెప్పి మాట తప్పాడన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అవనిగడ్డకు వస్తే ఉద్యోగం వస్తుందని నమ్మిన వేలాదిమంది డిఎస్సీ అభ్యర్థులు వేల సంఖ్యలో అవనిగడ్డకు వస్తారని, అవనిగడ్డలో ఉంటూ ఒక పూట తిని తనకుండా పస్తులు ఉంటూ ఇళ్ళకు కూడా వెళ్ళలేక ఇబ్బందులు పడుతూ కూలీ పనులు చేసుకుంటున్నారని వారిని చూస్తుంటే ఎందో బాధగా ఉందన్నారు. 5 సంవత్సరాలుగా ఎదురు చూసిన అభ్యర్థులకు కేవలం 6100 పోస్టులతో మిని డిఎస్సీని ప్రకటించారన్నారు. జగన్‌మోహ న్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో డిఎస్సీ అభ్యర్థులు సున్నా పెట్టడానికి సిద్దంగా ఉన్నారని, రానున్న తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అని ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌లు డిఎస్సీ గురించి ప్రస్తావించారని, ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడగానే డిఎస్సీ అభ్యర్థులకు తప్పకుండా న్యాయం చేస్తారని అన్నారు. అలా చేయని పక్షంలో ఇదే గాంధీక్షేత్రంలో డిఎస్సీ అభ్యర్థుల కోసం ప్రభుత్వంపై తాను పోరాటం చేస్తానని అభ్యర్థులకు హామీ ఇచ్చారు.

**త్వరలో కార్యచరణ ప్రకటిస్తాం : శ్రీరామ్ చినబాబు**

పాదయాత్ర సమయంలో మోగా డిఎస్సీ ప్రకటిస్తామని మోసపూరిత మాటలు చెప్పి అధికారం చేపట్టి 5 ఏళ్ళు గడుస్తున్న ఒక్క ఉపాధ్యాయ నియామకం కూడా చేపట్టకుండా జాగారం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయ సమాధి చేయడానికి నిరుద్యోగులు సిద్దంగా ఉన్నారని అన్నారు. డిగ్రి అంటే ఏమిటో తెలియని వారికి, డిఎస్సి అంటే ఏమిటో తెలియని వారికి విద్యాశాఖ మంత్రి పదవిని అప్పచెప్పారని, ఇప్పటికైనా 25 వేల పోస్టులతో మోగా డిఎస్సీ ప్రకటించకపోతే నిరుద్యోగుల ఉద్యమం తీవ్ర తరం చేస్తామన్నారు.

నిన్న విజయనగరం జిల్లాలో భారీ స్ధాయిలో నిరుద్యోగులు నిరసన చేపట్టారని, ఈ రోజు అవనిగడ్డ నేడు కర్నూలు అలా అన్ని జిల్లాల్లో నిరుద్యోగులంతా పోరాటం చేస్తామని హెచ్చరించారు. అన్ని జిల్లాల నిరుద్యోగులు జెఎసిలతో కలిసి త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ నిరసనకు మద్దతు తెలిపిన వారిలో తెలుగుదేశం, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు మండలి వెంకట్రామ్, మత్తి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ, నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మెండు లక్ష్మణరావు, అవనిగడ్డ జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు బండె కనకదుర్గలతో పాటు పెద్ద ఎత్తున టిడిపి, జనసేన నేతలు పాల్గోని సంఘీభావం తెలిపారు.

# ఓటర్లకు అవగాహన కల్పించాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఓటర్ల జాబితా తీసుకుని ఇంటింటికి వెళ్లి వారి ఓట్లు ఏ పోలింగ్ కేంద్రంలో ఉన్నాయో తెలియజేసి ఓటర్లకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో పురుషులు 7,37,394, స్త్రీలు 7,80,796, థర్డ్ జెండర్ 65 మొత్తం 15,18,255 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ గత నెల 22వ తేదీ నాటికి పెండింగ్ దరఖాస్తులు, తదుపరి అందిన దరఖాస్తుల వివరాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేస్తూ, పెండింగ్ దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, విచారణ జరిపి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని అన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ ఇంకను కొనసాగుతుందని, కావున 18 సంవత్సరములు నిండి అర్హత కలిగి ఇంకను ఓటరుగా నమోదు కాని వారు ఎవరైనా ఉంటే ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా, ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అధిక సంఖ్యలో దరఖాస్తులను ఆన్లైన్లో గాని ఫిజికల్ గా గాని సమర్పించిన ఎడల అట్టి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. జిల్లాలో ఓటర్లు జాబితాలో వారి పేరును పరి శీలించుకోవాల్సిందిగా తెలిపారు. కలెక్టరేట్లో మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం గురించి అవగాహన కల్పిస్తున్నట్లు, అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో ఈవీఎం అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ నిర్దేశించిన కనీస వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వైకల్యం కలిగిన వ్యక్తులు, 80 సం. లు పైబడిన ఓటర్లు ఇంటి నుండి ఓటు వేయుటకు వారికి ముందుగా బిఎల్ఓ ల ద్వారా అవగాహన కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్వో చంద్రశేఖరరావు, వైసిపి, టిడిపి, సిపిఎం, బిజెపి, ఐ ఎన్ సి,బిఎస్పి ప్రతినిధులు షేక్ సిలార్ దాదా, దిలీప్ కుమార్, కొడాలి శర్మ, పంతం గజేంద్ర, కోక ఫణిభూషణ్, ఎస్. బాలాజీ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి దుర్గా కిషోర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## పుప్పాల ఆంజనేయులు విగ్రహానికి నివాళి



**గుడివాడ, మేజర్ న్యూస్:** పుప్పాల ఆంజనేయులు భౌతికంగా దూరమై దశాబ్దం గడిచినా ఇప్పటికీ అభిమానుల గుండెల్లో నిలిచి ఉండడం ఆయన గొప్ప విషయమని టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు పుప్పాల ఆంజనేయులు 10వ వర్ధంతి కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొని, ఆయన విగ్రహానికి నివాళులుర్పించారు. మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ ఆంజనేయులు లేకపోవడం గుడివాడ రాజకీయాలకు తీరని లోటన్నారు. యువతను పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి తీసుకువచ్చి, పేదల కోసం ఆంజనేయులు అనేక పోరాటాలు చేశారని జనసేన ఇన్చార్జ్ బూరగడ శ్రీకాంత్ పేర్కొన్నారు. పుప్పాల ఆంజనేయులు 10వ వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, తూర్పు కృష్ణా డెల్టా కమిటీ మాజీ చైర్మన్ గుత్తా చంటి, మాజీ కౌన్సిలర్లు గోకరకొండ బలరాం, సానా భోగేశ్వర రావు, వసంతవాడ దుర్గారావు, టిడిపి నాయకులు సుంకర గాంధీ, దారపు రెడ్డి మణిశ్వరరావు, కుంచనపల్లి సుబ్రహ్మణ్యం, పల్లె బాట రాజా, ఎస్ ఎస్ నాయుడు, మిక్కిలినేని రమేష్, కోడూరి ప్రభు, ఆంజనేయులు మిత్రులు, సన్నిహితులు కోన కేశవ్, వాడరేవు రఘు, మోహన్, పుప్పాల రాఘవ, తదితరులు పాల్గొని ఆంజనేయులు విగ్రహానికి నివాళులర్పించారు.

## సరస్వతి కటాక్షం కోసమే సరస్వతి హోమం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సరస్వతి కటాక్షం కోసమే సరస్వతి హోమం నిర్వహిస్తున్నట్లు ఎస్.వి.ఎల్ విద్యా సంస్థల డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వరరావు అన్నారు. రానున్న మార్చి నెలలో జరగనున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని మంగళవారం ఎస్.వి.ఎల్ విద్యా సంస్థల ఆవరణలో విద్యా సంస్థల డైరెక్టర్ దుట్టా ఉమా మహేశ్వరరావు - వసుమతి దంపతులు భక్తి శ్రద్ధలతో ముందుగా గణపతి పూజ, సరస్వతి, లక్ష్మీ పూజల అనంతరం సరస్వతి హోమాన్ని పులిపాక హేమంత్ సాయి, రామాచారు లు, శ్రీనివాసుల బ్రహ్మత్వంలో భార్గవ పవన్, శ్రీరామ సంగీత్ ల ఆధ్వర్యంలో వేదమంత్రోఛ్చారణల నడుమ సరస్వతి హోమాన్ని నిర్వహించారు. ఈ హోమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గోని పూజలు నిర్వహించారు. రానున్న పబ్లిక్ పరీక్షలలో కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంక్‌లు సాధించి దివిసీమ ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఇమడింపచేయాలని కోరారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం తదితరులు స్వామి వారి పూజల్లో పాల్గోని సరస్వతి హోమం భక్తి శ్రద్ధలతో తిలకించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం మొత్తం అందమైన రంగు రంగు ముగ్గులతో చూడముచ్చటగా అలంకరించగా, పచ్చని మామిడి తోరణాలు స్వాగతం పలికాయి.

# ఆట ఆడటంతో విశ్వాసం పెరుగుతోంది






**ఉత్సాహంగా ఆటలలో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించాలి**

**ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి**



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలో విద్య, సామాజిక దృక్కోణాల నుండి క్రీడలు, ఆటల ప్రాముఖ్యత ఎక్కువన్నారు. క్రమం తప్పకుండా ఆటలు ఆడడం వలన స్ట్రెస్ పోగొట్టుకోవచ్చు, తమపై తమకు విశ్వాసం పెరుగుతుందన్నారు. సోషల్ డెవలప్మెంట్ మెంటల్ గ్రోత్, లీడర్ షిప్, డిసిప్లిన్, ఫిజికల్ ఫిట్నెస్, టీమ్ వర్క్, లైఫ్ స్కిల్స్, టైమ్ మ్యానేజ్ మెంట్ వంటి శారీరక, మానసిక స్థితిని మెరుగుపరచుకుంటు, జీవిత, భౌతిక, వ్యూహాత్మక సవాళ్లు చురుకైన కార్యకలాపాలలో పాల్గొంటు విద్యార్థులు వారి జీవన గమనాన్ని మెరుగు పరుచుకునే ప్రయత్నం చేస్తారన్నారు. ఉత్సాహంగా ఆటలలో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. సిలంబంలో అంతర్జాతీయ బంగారు పతక విజేత కె.సత్య శ్రీకాంత్, జాతీయ స్థాయిలో బంగారు పతక విజేత బి. ఖగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రతి విద్యార్థి ప్రపంచ గుర్తింపు గల ఆటల పోటీలలో ప్రావీణ్యం సంపాదిస్తే పేరు ప్రతిష్టలు, ఉన్నత పదవులు పొందవచ్చు. క్రీడాస్ఫూర్తితో ఆరోగ్యకరమైన సమాజానికి పునాదులు ఏర్పడతాయన్నారు.. విద్యార్థులు వివిధ రకాల ఆటలలో పాల్గొని ప్రావీణ్యం కనబరిచిన వారికి గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో ఈ జి.యం .యం మురళి కృష్ణ, ఆర్. ఐ. జె. రాజేష్ బాబు, అకడమిక్ డీన్ ఆర్. రవి, ఇచ్చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితర ముఖ్యులు పాల్గొని ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

# రూ.1.20లక్షల కోట్లు సంక్షేమానికి ఖర్చుచేసిన ఘనత సీఎం జగన్‌దే

**ఎమ్మెల్యే కొడాలి నాని**

**మోటూరులో సచివాలయం, విద్యుత్ సబ్ స్టేషన్, సొసైటీ బ్యాంక్ భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే**



**గుడివాడ, మేజర్ న్యూస్:** 75 ఏళ్ల స్వాతంత్ర భారతావనిలో రూ. 1.20 లక్షల కోట్లు పేదల సంక్షేమానికి ఖర్చుచేసి ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. గుడివాడ మండలం మోటూరులో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయం, విద్యుత్ సబ్ స్టేషన్, సొసైటీ బ్యాంక్ భవనాలను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఇంత అభివృద్ధి కనిపిస్తున్నా టీడీపీ జనసేన నాయకులు కళ్ళు మూసుకుపోయి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలే మా బలమని వచ్చేఎన్నికల్లో మరోసారి టీడీపీ - జనసేన పార్టీలకు చావుదెబ్బ తప్పదని కొడాలి నాని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, వారి అభ్యున్నతి, పిల్లల ప్రగతి కోసం పాటుపడుతున్న మహనీయుడు ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డిని కొనియాడారు. తొలుత గ్రామ పొలిమేరలో ఎమ్మెల్యే నానికి వైసీపీ శ్రేణులు, గ్రామస్తులు గజమాలలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. భగీరథ మహర్షి, స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాలకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవ అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ కరోనా వల్ల నష్టపోయిన, ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల వైఎస్ఆర్సిపి పాలనలో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని ఎమ్మెల్యే గుర్తుచేశారు. స్వతంత్రం వచ్చిన 75 సంవత్సరాల్లో ఏ ముఖ్యమంత్రి చెయ్యని విధంగా పేదల ఇల్లు , మౌలిక వసతులు కోసం లక్ష 20వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత సీఎం జగన్ దేనని కొనియాడారు. ఒక గుడివాడలోనే రూ. 5వేలు కోట్లు పేదల సంక్షేమానికి ఖర్చు చేసినట్లు చెప్పారు. నన్ను నమ్మితే నాకోసం ఒక్కసారి బూత్ కు వచ్చి రెండు బటన్ లు నొక్కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని జగన్ చేస్తున్న విజ్ఞప్తికు ప్రజలందరూ మద్దతు తెలపాలని కొడాలి నాని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిర్మితమవుతున్న పాఠశాలలు, మెడికల్ కాలేజీలు, హాస్పిటల్స్, ఇల్లు ఇవన్నీ ఎవరి కోసం పేదల కోసం కాదా అని నాని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దె పుష్పరాణి, వైస్ ఎంపీపీ బట్టు నాగ మల్లేశ్వరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, గ్రామ సర్పంచ్ కె పద్మ, పిఎసిఎస్ అధ్యక్షుడు ఇమ్మడి అశోక్ కుమార్, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, వైసిపి నాయకులు ఇమ్మడి తాతాజీ,గంటా సురేష్, పండు, పొట్లూరి మురళి, ఆర్కె, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చుక్క నాగలక్ష్మి, పోలాసి వాసు,గుడివాడ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్, సోషల్ మీడియా కన్వీనర్లు తోట రాజేష్, గుదే రవి, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, వేలాదిగా స్వయం సహాయక సంఘాల మహిళలు, మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.





### పలు గ్రామాలలో టీడీపీ నేతల ఆత్మీయ సమావేశాలు

**చందర్లపాడు, ఫిబ్ర వరి 6, మేజర్ న్యూస్:** మండలంలోని పాటెం పాడు, వెలది కొత్తపా లెం, పున్నవెల్లి గ్రామా లలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నేత ల ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక తెదేపా నేతలు మరియు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తో కలిసి కేశినేని ఫౌండేషన్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వి ధ్వంసకర పరిస్థితులు, వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బంది లను, రానున్న ఎన్నికలను అత్యంత కీలకంగా ఎదుర్కొనటం తదితర అం శాలపై చర్చించారు. పాటెంపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందడపు పుల్లయ్య చిత్రపటానికి వారి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రా ష్ట్ర కార్యదర్శి కోట వీరబాబు, మండల అధ్యక్షులు మేకల సుధాకర్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### సబ్ జైల్‌ను సందర్శించిన లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ




**నందిగామ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** పట్టణంలోని సబ్ జైల్‌లో కృష్ణాజిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ రామకృష్ణయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలతో బెయిల్ మంజూరుకి సంబంధించిన ఇబ్బందులు, వసతి ఏర్పాట్లను, వారికి ఉన్న హక్కులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిండెంట్ చదల సీత రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు**

## త్వరగా పూర్తి చేయండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మధురానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మధురానగర్ లో నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గతంలో అధికారులకు ఇచ్చిన గడువుకు వాళ్లు పనులు పూర్తి చేశారా లేదా అని పరిశీలించి గడువులోపు పనులు పూర్తి చేయాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కనెక్టింగ్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తదుపరి ఒకటవ డివిజన్, గుణదల నున్న రోడ్డులో పర్యటించి అక్కడ జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఎక్కడ ఉన్న మట్టి కుప్పలను చూసి వెంటనే బాబ్ కాట్, జెసిబిలతో తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ లకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ నిర్వహణ నిరంతరం జరుగుతుండాలని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని. సైడ్ కలువల్లో పూడికలు ఎప్పటికప్పుడు తీసి దోమలకు ఎటువంటి ఆస్కారాన్ని ఇవ్వకూడదని. నిత్యం కాలువల్లో దోమల మందుకొడుతూ ఉండాలని. దోమల బారి నుండి త్వరగా బయటపడేందుకు ఫాగింగ్‌ను పెంచమని సానిటరీ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న దోమల సమస్యలని సత్వరంగా పరిష్కరించేందుకు ప్రతి డివిజన్ కి రెండు మలేరియా వర్కర్లను కేటాయించారు. నిరంతరం యాంటి లార్వా ఆపరేషన్తో ప్రజలు ఎదుర్కొంటున్న దోమల సమస్యల నుండి సత్వరమే బయటపడచ్చని అన్నారు.